విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

అమ్మవారిని దర్శించుకుని పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రశాంతిరెడ్డి

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం మండలం జొన్నవాడ గ్రామంలో వేంచేసియున్న శ్రీ మల్లికార్జున స్వామి శ్రీ కామాక్షితాయి అమ్మవారిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాల స్వీకరించి, జొన్నవాడ దేవస్థానం నందు నిర్వహించినటువంటి స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో మరియు పెనుబల్లి గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ముస్తాబు కార్యక్రమంలోనూ కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డితో కలిసి పాల్గొన్న బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజా మురళి. ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ తోపాటు వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు,టిడిపి, బిజెపి,జనసేన ,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలియో చుక్కలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - పొదలకూరు: ఆదివారం జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం జరుగుతుందని పొదలకూరు వైద్యాధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో 0-5 సంవత్సరాల పిల్లలందరికీ రెండు చుక్కల పోలియో వేయడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు పల్స్ పోలియో బూతుల వద్దకు 5 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న పిల్లలను తీసుకుని వచ్చి పోలియో చుక్కలు వేయించవలసిందిగా కోరారు. ప్రతి ఒక్కరూ పిల్లల సంపూర్ణ ఆరోగ్యం కొరకు రెండు చుక్కలను వేయించవలసినదిగా సూచించారు. పొదలకూరు మండలంలో 0-5 సంవత్సరాల పిల్లలు 7706 మంది అర్హులైన పిల్లలు ఉన్నారన్నారు. వీరి కోసం70 పల్స్ పోలియో బూతులను ఏర్పాటు చేశామన్నారు. ఇందుకుగాను 294 మంది సిబ్బంది సిద్ధం చేయడం జరిగిందన్నారు. మొదటి రోజు పోలియో చుక్కలను బూత్ లల్లో వెయడం జరుగుతుందని, మొదటి రోజు వేయించుకోని వారు ఎవరైనా ఉంటే వారికి రెండవ రోజు ఇంటికి కి వచ్చి వేయడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ పోలియో రహిత సమాజం కొరకు పిల్లల సంపూర్ణ ఆరోగ్యం కొరకు మీ అందరూ సహకరించవలసిందిగా కోరారు. వైద్యాధికారి డాక్టర్ నరసింహారావు , డాక్టర్ కిరణ్ రిషిత, డాక్టర్ శ్రీ కావ్య డాక్టర్ స్రవంతి లు మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంపై అవగాహన కల్పించిన మున్సిపల్ కమిషనర్

విశాలాంధ్ర,-ఆత్మకూరు : ఆత్మకూరు మున్సిపాలిటీ బస్టాండ్ సెంటర్లో కమిషనర్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్ మాట్లాడుతూఆత్మకూర్ మున్సిపాలిటీ పరిధిలో మంత్రివర్యులు ఆదేశాల మేరకు స్వచ్ఛంద కార్యక్రమాన్ని ప్రస్తుతం ఆత్మకూరు పట్టణంలో వర్మి ప్లాంట్ లో ఉన్న మూడు టన్నుల కెపాసిటీ ఉన్న వర్మీ కంపోస్టు వ్యర్థ పదార్థాలతో ఎరువును తయారు చేస్తున్నట్టు దీన్ని మరో మూడు టన్నులకు పెంచే విధంగా సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఆత్మకూరు పట్టణ ప్రజలు తడి పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని అలా వేరు చేయడం వల్ల వ్యర్థాల నుండి సంపద సృష్టించే దిశగా ముందుకు వెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశాలు ఏమిటంటే పరిశుద్య పర్యావరణ పద్ధతులలో పట్టణాలను శుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచడం.చెత్తను వేరు చేయడం ప్రజల్లో శుభ్రతపై అవగాహన పెంచడం ఇంటింటి చెత్త సేకరణ,తడి చెత్తతో కంపోస్టు తయారీ ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు, డ్రెయిన్లు, రహదారులు పాఠశాలలు, కాలనీల్లో శుభ్రత ప్రమాణాల అమలు చేయడంచెత్తను తడి పొడి గా వేరు చేసి ఇవ్వడం.రోడ్ల పై చెత్త వేయకపోవడం ప్లాస్టిక్కు బదులు పర్యావరణ రహిత పదార్థాలు వాడటం స్వచ్ఛంద కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని కమిషనర్ గంగా ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, మున్సిపల్ సిబ్బంది, టిడిపి టౌన్ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కుడుముల సుధాకర్ రెడ్డి, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో మహిళ సాధికారత,

సూపర్ జి ఎస్టీ,సూపర్ సేవింగ్స్ పై అవగాహన

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలోనవాబుపేట కాలనీలో గత సోమవారం నుండి జరుగుతున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం లో భాగంగా శనివా రం మహిళా సాధికారత మరియు సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్పై అవగాహన కార్యక్రమం నిర్వహిం చడం జరిగిందని కళాశాల ప్రిన్సి పాల్ హనుమంతయ్య తెలిపారు. ఈ కార్యక్రమనకు ముఖ్య అతిథిగా వచ్చిన ప్రభుత్వ జూనియర్ కళా శాల వైస్ ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఎస్ పిఓ సాయి కిరణ్ మాట్లాడుతూ సూపర్ జీఎస్టీ వలన పేద మధ్య తరగతి ప్రజలుకు కలిగే లాభాలు గురించి తెలియజేశారు. ఎలిమెంట రీ స్కూల్ హెచ్ ఎం జి. ప్రమీల మాట్లాడుతూ మహిళలు కష్టపడి చదువుకోవడం వలన స్వతంతరంగా జీవించగలమని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఇంఛార్జి ప్రిన్సిప ల్ కె మోహన్ రావు ఎన్ఎస్ఎస్ పిఓ డాక్టర్. వి. మల్లికార్జున ఆర్. హరినాథ్ ఆర్ వసంతరావు కె. సుమతి పిడి సుధీర్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

సైన్స్ ఫెయిర్స్ విద్యార్థుల సృజనాత్మకతకు వేదికలు: ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : సైన్స్ ఫెయిర్స్ అనేది విద్యార్థులలోని క్రియేటివిటి శాస్త్రీయ దృక్పథాన్ని వెలికితీసే గొప్ప వేదికలన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. ఇందుకూరు పేట మండలం పల్లిపాడు డైట్ కలశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆమె సివి రామన్ చిత్రపటానికిఆమెపుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ మండల స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ చూపి జిల్లా వ్యాప్తంగా 366 స్కూల్స్ నుంచి వచ్చిన యువ మేధావులందరినీ ఒకే చోట చూడటం చాలా సంతోషంగా వుందన్నారు. విద్యార్థులు రూపొందించిన పర్యావరణ పరిరక్షణ, వ్యవసాయంలో నీటి పొదుపు, కాలుష్య నివారణ, పునరుత్పాదక ఇంధనం తదితర అంశాలపై విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టుల గురించి తెలుసుకొని ఆమె ప్రశంసించారు. ఈ ప్రాజెక్టుల వెనుక విద్యార్థుల కృషితో పాటు,వారికి దిశానిర్దేశం చేసిన ఉపాధ్యాయుల శ్రమ ఎంతో ఉందన్నారు. విద్యార్థుల్లోని ఆసక్తిని గుర్తించి వారినిప్రోత్సహించినఉపాధ్యాయులకు ధన్యవాదాలకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలియ చేశారు. సర్ సి.వి. రామన్, జగదీష్ చంద్రబోస్, ఏపీజే అబ్దుల్ కలాం వంటి శాస్త్రవేత్తల స్ఫూర్తిగా సైన్స్ ఫెయిర్లో పాల్గొన్న విద్యార్థులు భవిష్యత్తులో గొప్ప గొప్ప ఆవిష్కరణలకు పునాది కావాలని ఆమె ఆశీస్సులు అందచేశారు. ఈ సైన్స్ ఫెయిర్ లో బహుమతి రావచ్చు, రాకపోవచ్చుకానీఆప్రయోగాన్ని రూపొందించే క్రమంలో విద్యార్థులునేర్చుకున్న విషయంచాలా విలువైనదన్నారు. అబ్దుల్ కలాం చెప్పినట్లుగా.కలలు కని వాటిని సాకారం చేసుకునే క్రమంలో విద్యార్థుల మేధస్సు దేశాభివృద్ధికిఉపయోగపడాలని ఆమె ఆకాంక్షించారు. పల్లిపాడు డైట్ కళాశాల ప్రాంగణంలో జిల్లా స్థాయి క్రీడా పోటీలలో పాల్గొనేందుకు జిల్లా నలు మూలల నుంచి వచ్చిన ఉపాధ్యాయులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి బాలాజి రావు, ఎంఇఓ సునీల్,ఎం ఎస్ఎం ఇ రాష్ట డైరెక్టర్ రావెళ్ల వీరేంద్ర నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, చెంచుకిషోర్యాదవ్, బెజవాడ వంశీకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు విద్యార్థులకు పరిశుభ్రత కూడా అవసరం: ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర,-బుచ్చిరెడ్డిపాలెం : పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత కూడా పాటించాలని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి విద్యార్థులకు సూచించారు.విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రతకు సంబంధించి ప్రభుత్వం చేపట్టిన ముస్తాబు కార్యక్రమంలో భాగంగా ఆమె బుచ్చిరెడ్డి పాళెం మండలం పెనుబల్లి హై స్కూల్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె విద్యార్థినీ,విద్యార్థులతో మమేకమై చదవులో పురోగతిలో పాటు వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.విద్యార్థి దశ నుంచే విద్యార్థులకు పరిశుభ్రత పట్ల అవగాహన కలిగించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,విద్యాశాఖ మంత్రి లోకేష్ ల పత్యేక శ్రద్ధ తీసుకొని ముస్తాబు కార్యక్రమాన్ని రూపకల్పన చేశారని ఆమె తెలిపారు.పరిశుభ్రమైన అలవాట్లు మన ఆరోగ్య పరిరక్షణకు దోహదపడుతాయని విద్యార్థులకు చదువు తో పాటు పరిశుభ్రత కూడా అవసరమన్న విషయాన్ని ఆమె విద్యార్థినీ, విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రత పాటించాలని పరిశుభ్రమైన యూనిఫామ్ వేసుకొని,నీటుగా క్రాఫ్ చేసుకుని క్లాసులకు రావాలని కోరారుగోళ్లు కత్తిరించుకోవడం, షూస్ పరిశుభ్రంగా ఉండేలా శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పరిశుభ్రమైన అలవాట్లు ఆరోగ్యాన్ని కాపాడతాయని, క్రమశిక్షణతో కూడిన జీవనం ఆత్మ విశ్వాసాన్ని నింపుతుందని ఆమె విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. వ్యక్తిగత పరిశుభ్రతకు సంబంధించి ప్రభుత్వం రూపొందించిన ముస్తాబు కార్యక్రమం గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు ప్రతి విద్యార్థి పరిశుభ్రత పాటించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు.భోజనం తినే ముందు శుభ్రంగా చేతులు కడుక్కోవడం,బహిర్భూమి వెళ్ళాక చేతులు శుభ్రం చేసుకోవాల్సిన ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని కోరారు. విద్యార్థులు తమ పాఠశాలకు స్పోర్ట్స్ కిట్స్ కావాలని కోరిన నేపథ్యంలో విపిఆర్ ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు క్రికెట్, వాలీబాల్, షటిల్ కిట్లు అందచేస్తానని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి హామీ యిచ్చారు. పెనుబల్లి పాఠశాలలో వాటర్ ప్లాంట్ రిపేరై వుందన్న విద్యార్థుల ఫిర్యాదుతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ప్రశాంతమ్మ టెక్నీషియన్ ను పంపి రిపేర్ చేయిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఓడా పెంచలయ్య,బుచ్చి మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ, టిడిపి మండల అధ్యక్షులు బెజవాడ జగదీష్,టిడిపి సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి,రాష్ట చేనేత సంఘనాయకులు కెవి శేషయ్య,స్థానిక టిడిపి,బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

వ్యక్తిగత శుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వండి: ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర-వలేటివారిపాలెం. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను కచ్చితంగా అలవాటు చేసుకోవాలని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.శనివారంస్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా వలేటివారిపాలెం మండలం వలేటివారిపాలెం గ్రామంలో అధికారులు, నాయకులతో కలిసి ఆయన స్వయంగా చీపురుపట్టి రోడ్లు ఊడ్చారు. జిల్లా పరిషత్ హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ విద్యార్థులు పరిశుభ్రతపై అవగాహన పెంచుకోవాలన్నారు. వ్యక్తిగత శుభ్రతతో పాటు చుట్టూ ఆరోగ్యకరమైన వాతావరణం ఉండేలా చూసుకోవాలని, తద్వారా వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చని చెప్పారు. భోజనానికి ముందు, వాష్ రూమ్ కు వెళ్లి వచ్చిన తర్వాత తప్పనిసరిగా చేతులు శుభ్రం చేసుకోవాలని సూచించారు. ఇళ్ల వద్ద తల్లిదండ్రులకు కూడా పరిశుభ్రత గురించి వివరించాలని కోరారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ప్రభుత్వ పాఠశాలలకు మంచి రోజులు వచ్చాయని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. మంచి బట్టలు, నాణ్యమైన భోజనం, ఇతర సౌకర్యాలన్నీ విద్యార్థులకు అందుతున్నాయన్నారు. రాష్ట్రంలో ఎక్కువసార్లు డీఎస్సీలు నిర్వహించి, పెద్ద ఎత్తున ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టింది తెలుగుదేశం ప్రభుత్వమేనన్నారు. మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ వల్ల విద్యార్థులు ఎలా చదువుతున్నారు, ప్రవర్తన ఎలా ఉంది అన్న విషయాలను తల్లిదండ్రులు తెలుసుకోగలుగుతున్నారని చెప్పారు. వలేటివారిపాలెం హై స్కూల్ అభివృద్ధికి దాతల సహకారం ఎంతగానో ఉందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. ఒక మాట చెప్పగానే గ్రామస్తులంతా ముందుకు వచ్చి పాఠశాల ఆవరణలో మట్టితోలి చదును చేశారని, వారందరికీ ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని అన్నారు. అంతకుముందు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంపై అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీఓ శంకర్రావు ఎమ్మార్వో నయీమ్ అహ్మద్, అగ్రికల్చర్ ఏడి శేషారెడ్డి, మండల వెటర్నరీ అధికారి చెన్నకేశవులు,డిప్యూటీ తహసీల్దార్ మధు బాబు, పీ ఆర్ ఏ ఈ శ్రీనివాసులు, తహసీల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ ప్రసాదు, ఎంఈ ఓ మాల్యాద్రి రెడ్డి, ఏ పీ ఎం శ్రీనివాసులు,వి ఆర్ ఓ లు,పంచాయతీ కార్యదర్శులు,గ్రామ సర్పంచ్ సాధు శ్రీలత, వలేటివారిపాలెం మండలం పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, గ్రామ పార్టీ అధ్యక్షుడు కాకుమాని ఆంజనేయులు, గుత్తా మహేశ్వరరావు, వలేటి నరసింహం, వలేటి శ్రీధర్ నాయుడు వలేటి మధు, మన్నం మాధవ, కాకుమాని మాల్యాద్రి,నవులూరి రాజా రమేష్, ఘట్టమనేని లక్ష్మీనరసింహం, చెరువుపల్లి మాల్యాద్రి, ప్రగడ శీను, ప్రగడ మోహన్, చెరువుపల్లి సాంబయ్య,కామినేని అశోక్, మోదేపల్లి నారాయణ, మోదేపల్లి శ్రీనివాసులు, నవులూరి సుబ్బానాయుడు,మన్నం కృష్ణ, అత్తోట వెంకటేశ్వర్లు,పసుపులేటి సుధాకర్, గొర్రెపాటి మాధవ,చెంచు శ్రీనివాసులు, పంది లక్ష్మీనారాయణ, పాలేటి రవి, యల్లంపల్లి భరత్ కుమార్, కూడల బాస్కర్, శనివారపు మాల్యాద్రి రెడ్డి,లింగాలదిన్నె వెంకటేశ్వర్లు, పిల్లి రామచంద్రారెడ్డి, తానికొండ రవణయ్య, తిరుమల రావు,వడ్లమూడి వెంకటేశ్వర్లు, వడ్లమూడి వెంకట్రావు,కొమ్మి కృష్ణ,చొప్పర రాఘవులు మండలంలోని అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

జగన్ ఫ్యాక్షనిస్టుకాబట్టే..

పారిశ్రామికవేత్తలను బెదిరిస్తున్నాడు

పీపీపీ విధానంతోనే మెడికల్ కాలేజీలో మౌలిక వసతులు: నుడా చైర్మన్ కోటంరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు : 11 సీట్లు వచ్చినా కూడా జగన్మోహన్ రెడ్డిలో ఇంకా మార్పురాలేదని..ఫ్యాక్షనిస్టులాగా మాట్లాడుతున్నారని నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నాయకుడిగా కూడా జగన్ పనికి రాడని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి అవుతానని జగన్ కలలు కంటున్నారని.. ఈ జన్మకి అది సాధ్యం కాదన్నారు.నెల్లూరులోని ఎన్టీఆర్ భవన్ లో కోటంరెడ్డి మీడియాతో మాట్లాడారు. కోట్ల రూపాయలు అప్పు తెచ్చి మెడికల్ కాలేజీలను కడుతున్నారని జగన్ విద్యార్థులను మోసం చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడ మొండి గోడలు తప్ప భవనాలు లేవన్నారు. పీపీపీ విధానంతోనే మెడికల్ కాలేజీలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతాయని.. రోగులకు డాక్టర్లకు అన్ని వసతులు సమకూరుతాయని స్పష్టం చేశారు. మెడికల్ కాలేజీల పేరిట కొట్ల రూపాయలు అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని నాశనం చేశారని ధ్వజమెత్తారు. ప్రైవేట్ వ్యక్తుల భాగస్వామ్యంతో మెడికల్ కాలేజీలను అభివృద్ధి చేయాలని చంద్రబాబు చూస్తుంటే.. వాటి నిర్మాణానికి ముందుకు వస్తున్న పారిశ్రామికవేత్తలను జగన్ బెదిరించడం అతని ఫ్యాక్షనిస్టు ఆలోచనలకు నిదర్శనం అన్నారు.. ప్రైవేట్ పబ్లిక్ పార్ట్నర్షిప్తో మెడికల్ కాలేజీలను అభివృద్ధి చేస్తే జగన్ కు వస్తున్న నొప్పెంటో అర్థం కావడం లేదన్నారు. కోటి సంతకాల సేకరణ అంటూ జగన్మోహన్ రెడ్డి పెద్ద డ్రామా చేశాడని.. అవి సంతకాలు కావని, గత ఎన్నికల్లో వైసీపీ ప్రచారం చేసిన కరపత్రాలనీ ఎద్దేవా చేశారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి మంది సంతకాలు చేస్తే.. రాష్ట్రంలో ఉండే మిగిలిన ఐదుకోట్లమందివ్యతిరేకిస్తున్నట్లు కాదా అంటూ ప్రశ్నించారు. నిర్మలా సీతారామన్ మెత్తటి చెప్పుతో కొట్టినా జగన్ కు బుద్ధి రాలేదా విమర్శించారు. జగన్ పక్కా ఫ్యాక్షనిస్ట్ కాబట్టేఅందరిని జైలుకు పంపుతానని బెదిరిస్తున్నారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కార్పొరేట్ స్థాయిలో హాస్పిటల్స్ ను తీర్చిదిద్దేందుకు పీపీపీ విధానానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. పీపీపీ విధానంపై జగన్మోహన్ రెడ్డికి అవగాహన లేక మాట్లాడుతూ ఉన్నారని మండిపడ్డారు. రాష్ట్రంలోని ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేయడమే కాకుండాప్రభుత్వంతో కలిసి మెడికల్ కాలేజీలను అభివృద్ధి చేసేందుకు వస్తున్న వారిని జగన్ ఫ్యాక్షనిస్టుల బెదిరిస్తున్నారు అంటూ కోటంరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణపట్నం పోర్టుని అదానీ వాళ్ళకి ఇచ్చి.. వాళ్ల దగ్గర జగన్మోహన్ రెడ్డి ముడుపులు తీసుకున్నారంటూ ఆరోపించారు. నేదురుమల్లి జనార్దన్ రెడ్డి హయాంలో రెండు మెడికల్ , ఆరు ఇంజనీరింగ్ కాలేజీలు వచ్చాయన్నారు. దాని మీద సుప్రీకోర్ట్ చిన్న కామెంట్ చేసిందని.. ఆయన తన పదవికి రాజీనామా చేశారని.. అప్పటి రాజకీయాలు, నైతిక విలువలుఅలా ఉండేవన్నారు. వైసిపి హయాంలో వందలసార్లు న్యాయస్థానం జగన్కి మొటిక్కాయలు వేసిన.. ఆయనకు సిగ్గు రాలేదన్నారు. జగన్కు సిగ్గుంటే.. కోర్ట్ వ్యాఖ్యలతో ఎప్పుడో రాజీనామాచేసిఉండేవాడన్నారు.పీపీపీ విధానంలో అభివృద్ధి చెందుతున్న మెడికల్ కాలేజీలను అడ్డుకుంటే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఉంటాయని కోటంరెడ్డి హెచ్చరించారు.

క్లాట్ పీజీ లో పోకల నేహాకు జాతీయ స్థాయిలో 107వ ర్యాంకు

విశాలాంధ్ర-కావలి: కావలిలో పుట్టి పెరిగిన పోకల నేహా, ఎటువంటి కోచింగ్ లేకుండా జాతీయస్థాయి కామన్ లా పోస్ట్ గ్రాడ్యుయేట్ అడ్మిషన్ టెస్టు (క్లాట్ పీజీ)లో 107వ ర్యాంకు సాధించి తన స్థానిక ప్రాంతానికి గొప్ప గుర్తింపుకుంది. రాష్ట్రస్థాయిలో జనరల్ కేటగిరీలో 2వ ర్యాంకు, మహిళల కేటగిరీలో 1వ ర్యాంకు సాధించిన నేహా, ప్రస్తుతం దామోదర్ సంజీవయ్య నేషనల్ లా కాలేజీలో 5వ సంవత్సరం బి.ఎల్. చదువుతున్నారు.తండ్రి పోకల వెంకట వంశీ మోహన్, కావలి పి. హెచ్. ఆర్ జవహర్ భారతి జూనియర్ కాలేజీ కరెస్పాండెంట్గా, విశ్వోదయ సంస్థకు లీగల్ అడ్వైజర్గా సేవలందిస్తున్నారు. తల్లి దోవల నాగ వెంకట్ లక్ష్మి, 2002 నుంచి కావలిలో అడ్వకేట్గా, 2008 నుంచి సివిల్ జడ్జ్గా పనిచేస్తూ ప్రస్తుతం అద్దంకిలో సీనియర్ సివిల్ జడ్జ్గా ఉన్నారు.నేహా విజయం కావలి యువతకు స్ఫూర్తి. కష్టపడి చదువుకోవడం ద్వారా ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని ఆమె నిరూపించారు.

పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కావలి: మనందరం బాధ్యతగా తీసుకొని పర్యావరణాన్ని పరిరక్షించు కుందామని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం ఆంధ్రప్రదేశ్లో పరిశుభ్రత, పర్యావరణ సంరక్షణపై దృష్టి సారించిన ప్రభుత్వ ప్రణాళిక బద్ధంగా తీసుకొని ప్రతి నెల మూడో శనివారం రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునివ్వడంతో శనివారం కావలి మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో 18 వ వార్డులో స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి హాజరయ్యారు. పచ్చ జెండా ఊపి స్వచ్ఛంద కార్యక్రమాన్ని ప్రారంభించారు. పారిశుద్ధ కార్మికులు, నాయకులు, ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి ఒక్కరూ మన ఇంటిని ఎలా శుభ్రంగా ఉంచుకుంటామో అదేవిధంగా మన పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకుంటే మనం ఆరోగ్యంగా ఉంటామని మనతోపాటు మన రాష్ట్రం కూడా స్వర్ణాంధ్రత ఉంటుందన్నారు. కాలుష్యాన్ని నివారించుకునేందుకు మొక్కలు నాటడం కూడా మన బాధ్యత అన్నారు. మనం పర్యావరణాన్ని సంరక్షించుకుంటే కాలుష్యాన్ని నివారించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, టిడిపి నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థి ఆత్మహత్యపై సమగ్ర

విచారణ జరిపించాలి:ఎస్ఎఫ్ఐ

విశాలాంధ్ర -నెల్లూరు : భారత విద్యార్థి ఫెడరేషన్ నెల్లూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని ప్రియాంక ఇంగ్లీష్ మీడియం స్కూల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని లావణ్య ఆత్మహత్య పైసమగ్ర విచారణ జరిపించాలని డి ఆర్ ఓ వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నెల్లూరు జిల్లా కార్యదర్శి వెన్ను.నరేంద్ర మాట్లాడుతూ నెల్లూరు నగరంలోని ప్రియాంక ఇంగ్లీష్ మీడియం స్కూల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని లావణ్య ఆత్మహత్య వెనక పలు అనుమానాలు ఉన్నాయని అలాగే విద్యార్థిని ఆత్మహత్య వెనక పలు ఒత్తిళ్లు ఉన్నాయని కావున వెంటనే విద్యార్థిని ఆత్మహత్యకు న్యాయం జరిగే విధంగా సమగ్ర విచారణ జరిపించి, విద్యార్థిని ఆత్మహత్యకు ఒక ఆరకులైనటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. అలాగే నెల్లూరులో విద్యా సంవత్సరంలో విద్యార్థుల యొక్క వరుస ఆత్మహత్యలు పెరుగుత న్నాయని వీటిని అర కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నెల్లూరు కార్పొరేషన్ కమిటీ కార్యదర్శి జి.విష్ణు తదితరులు పాల్గొన్నారు.

జగన్ జన్మదిన వేడుకలను

జయప్రదం చేయండి

విశాలాంధ్ర-లింగసముద్రం: ఆదివారం మన ప్రియతమ నాయకుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా లింగసముద్రం మండల పార్టీ కార్యాలయం నందు కేక్ కటింగ్ కార్యక్రమం జరుగును. కావు న లింగసముద్రం మండల జడ్పిటిసి ,ఎంపీపీ ,ఎంపీటీసీలు ,సర్పంచులు ,వార్డు మెంబర్స్ ,పార్టీ అనుబంధ విభాగాల నాయకులు ,16 పంచాయతీల నుండి వైఎస్ఆర్సిపి కార్యకర్తలు ,అభిమానులు పాల్గొని ఈ కార్యక్రమం జయప్రదం చేయవలసిందిగా వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు నోటి. వెంకటేశ్వర్ రెడ్డి కోరారు.

స్వామిత్వపై శిక్షణ

విశాలాంధ్ర-కలువాయి : కలువాయి మండల ప్రజాపరిషత్ కార్యాలయం లో శనివారం స్వామిత్వ(ఓన్ సోర్స్ రెవెన్యూ ఆఫ్ గ్రామపంచాయతీ) కార్యక్రమంపై పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, డిజిటల్ అసిస్టెంట్లు, సర్వేయర్లకు, శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎ. శైలజ, డిప్యూటీ ఎంపీడీవోలు సిహెచ్ వరప్రసాద్ రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, సీనియర్ సహాయకులు మలిశెట్టి రమేష్ బాబు, జూనియర్ సహాయకులు, కె.వి శ్రీనివాస్ కుమార్ పాల్గొన్నారు.

దోమల నియంత్రణా కార్యక్రమం

విశాలాంధ్ర-రాపూరు: దోమల నియంత్రణ కార్యక్రమం లో భాగంగాశనివా రం రాపూరు మండలం వేపినాపి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆదురుపల్లి గ్రామము మరియు నెల్లేపల్లి గ్రామం నందు పోకల్ స్ప్రే యింగ్ మలాథియాన్ 25% బబ్లూ డిపి మందును పిచికారీ చేయించ డం జరిగిందని హెల్త్ సబ్ యూనిట్ అధికారి వేంకటేశ్వరరావుతెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు లు మరియు వైద్య సిబ్బంది పాల్గొ నడం జరిగింది.

కోడూరు రామయ్య,నల్లిశెట్టి శీనయ్య కుటుంబ సభ్యులను

పరామర్శించిన బొమ్మిరెడ్డి తారకనాథ్ రెడ్డి

05, 06

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలో ఇటీవల మరణించిన కోడూరు రామయ్య, కూరగాయల శ్రీనయ్య కుటుంబసభ్యులను బొమ్మిరెడ్డి తారకనాథ్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన వారి మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం

చేస్తూ, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన మరణించిన కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ఇలాంటి సమయంలో మనం ఎంతో మనోధైరంతో ఉండాలని చెప్తూ మీకు మీ కుటుంబ రిత్యా ఏమి అవసరం వచ్చినా మా బొమ్మి రెడ్డి కుటుంబం అండగా ఉంటుందని వాళ్లకి భరోసా కల్పించారు. ఈ సానుభూతి కార్యక్రమంలో కోడూరు భార్గవ్, తాటిపర్తి పెంచలయ్య, కోడూరు నవీన్, పేమల సురేంద్ర, గడ్డం వంశీ తదితరులు ఉన్నారు.

తిరుపతి వద్దు- నెల్లూరుజిల్లా ముద్దు: రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు మండలాన్ని తిరుపతి జిల్లాలో కలపాల ని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించాలంటూ జేఏసీ ఆధ్వర్యంలో రాపూరు లో శనివారం నుండి రిలే నిరాహార దీక్షలు ఉత్సాహంగా ప్రారంభించా రు.వీరికి మద్దతుగా తెలుగుదేశం పార్టీ సొసైటీ చెర్మన్ మాజి మండల తెలుగుదేశం మండల అధ్యక్షులు దందొలు వేంకటేశ్వర రెడ్డి, బిజెపి వేంకటగిరి నియేజక వర్గ సమన్వ య ఎస్ఎస్ నాయుడు, బిజెపి రాపూరు మండల అధ్యక్ష, కార్యాదర్శులు,దూడల పెంచలయ్య, తిక్క మనెనివేంకటరత్నంనాయుడు,ఏపి ఎంఆర్ పిఎస్ అధికారి ప్రతినిధి కొండాపురం వేంకటేశ్వర్లు వారికి సంఘీభావం తెలిపి దీక్షలో పాల్గొ న్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రజల ఆత్మాభి మానాన్ని దెబ్బతీసే ఈ నిర్ణయం అన్యాయం అని పేర్కొన్నారు. జిల్లా మార్పుతో సాధారణ ప్రజలకు, ముఖ్యంగా వికలాంగులకు ఉద్యోగులు, విద్యార్థులు, వృద్ధులు, తీవ్ర ఇబ్బందులు ఏర్పడతాయని ఆందో ళన వ్యక్తం చేశారు. తమకు నెల్లూరుతో ఉన్న అనుబంధం దశాబ్దాల నాటి దైహిక, సామాజిక, ఆర్థిక సంబంధమని, ఒక రాజకీయ నిర్ణ యం కోసం ప్రజల అభిప్రాయాన్ని పట్టించుకోకపోవడం దురదృష్టకర మని అన్నారు. ప్రజల అభిప్రాయా న్ని గౌరవించి,రాపూరు మండలాన్ని తిరిగి నెల్లూరు జిల్లాలోనే ఉంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ ఉద్యమం పూర్తిగా శాంతియుతంగా కొనసాగుతుందని, లేనిపక్షంలో దీక్షలు మరింత ఉధృతం చేస్తా మని తెలిపారు.ఈ కార్యక్లరమంలో జెఏసి నాయకులు ప్రముఖ వ్యాపా రవేత్త దామిశెట్టి సురేష్,మండల కోఆప్షన్ సభ్యులు సయ్యద్ సయీద్, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మరియు మైనారిటీ యునైటెడ్ ఫోరం జిల్లా అధ్యక్షురాలుమరియు రాపూరు మేజర్ పంచాయతీ 7 వార్డు సభ్య రాలు సయ్యద్ ఆరీఫా, ఎంఆర్పి ఎస్ జిల్లా అధికార ప్రతినిధి గోవిందు రంగయ్య,రిటైర్డ్ ఉపాధ్యాయు లు ఇబ్రహీం,డాక్టర్ మస్తాన్ బాబు, సికిందర్, అబ్దుల్ గని,రిటైర్డ్ హెల్త్ ఉద్యోగి జబ్బార్,జెఏసి సభ్యులు, స్థానికలు మొదటి రోజు రిలే దీక్షలో పాల్గోని అంబెత్కర్ విగ్రహానికి పూలమాల వెసి రిలే దీక్ష ప్రారంభించారు.

క్యాన్సర్ చికిత్సలో బ్రాకీథెరపీ

-డాక్టర్ హరిప్రియ, మెడికవర్ హాస్పిటల్

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు : క్యాన్సర్ చికిత్స రంగంలో ఇటీవల కాలంలో విప్లవాత్మక సాంకేతిక మార్పులు చోటుచేసుకున్నాయని నెల్లూరు మెడికవర్ హాస్పిటల్స్‌లోని ప్రముఖ రేడియేషన్ ఆంకాలజీ కన్సల్టెంట్ డాక్టర్ హరిప్రియ తెలిపారు. ఒకప్పుడు క్యాన్సర్ అనగానే ప్రాణాంతక వ్యాధిగా భావించేవారని, అయితే నేడు సరైన సమయంలో నిర్ధారణ జరిగితే అత్యాధునిక చికిత్సా విధానాల ద్వారా పూర్తిగా నయంచేయడంసాధ్యమవుతోందని ఆమె పేర్కొన్నారు. అటువంటి ఆధునిక చికిత్సల్లో 'బ్రాకీథెరపీ' అత్యంత ప్రభావవంతమైన విధానమని వివరించారు.సాధారణంగా క్యాన్సర్ రేడియేషన్ చికిత్సలో శరీరం బయట నుంచి కణితిపైకి రేడియేషన్ పంపిస్తారు. ఈ ప్రక్రియలో క్యాన్సర్ కణాలతో పాటు చుట్టుపక్కల ఉన్న ఆరోగ్యకరమైన కణజాలం కూడా కొంత మేరకు దెబ్బతినే అవకాశం ఉంటుంది. అయితే బ్రాకీథెరపీలో రేడియోధార్మిక మూలకాలను చిన్న గుళికలు లేదా సూదుల రూపంలో నేరుగా కణితి లోపల లేదా దానికి అతి దగ్గరగా ఉంచడం ద్వారా చికిత్స అందిస్తారు.ఈ విధానంలో రేడియేషన్ మోతాదు కేవలం లక్ష్య కణితిపైనేకేంద్రీకృతమవుతుందని డాక్టర్ హరిప్రియ తెలిపారు. దీంతో క్యాన్సర్ కణాలు సమర్థవంతంగా నాశనం అవుతాయని, అదే సమయంలో మూత్రాశయం, ప్రేగులు వంటి సున్నితమైన అవయవాలకు ఎటువంటి నష్టం కలగకుండా కాపాడుకోవచ్చని వివరించారు. ముఖ్యంగా మహిళల్లో వచ్చే గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ చికిత్సలో బ్రాకీథెరపీ తప్పనిసరిగా అవసరమని ఆమె తెలిపారు. దీనితో పాటు రొమ్ము క్యాన్సర్, ప్రోస్టేట్ క్యాన్సర్, నోటి క్యాన్సర్లు, కొన్ని రకాల చర్మ క్యాన్సర్లలో కూడా ఈ చికిత్స అద్భుతమైన ఫలితాలను ఇస్తుందని చెప్పారు.బ్రాకీథెరపీ ద్వారా చికిత్సా కాలం చాలా తక్కువగా ఉంటుందని డాక్టర్ హరిప్రియ వివరించారు. సాధారణ బాహ్య రేడియేషన్ చికిత్సకు 5 నుంచి 6 వారాల సమయం పట్టగా, బ్రాకీథెరపీ కేవలం కొన్ని గంటలు లేదా కొన్నిరోజుల్లోనేపూర్తవుతుంని తెలిపారుఅలాగేదుష్ప్రభావాలు తక్కువగా ఉండటంతో పాటు రోగి త్వరగా కోలుకుని సాధారణ జీవితానికి తిరిగి చేరుకోగలడని పేర్కొన్నారు.నెల్లూరు మెడికవర్ హాస్పిటల్స్‌లో అత్యాధునిక హై డోస్ రేట్‌బ్రాకీథెరపీ సాంకేతికత అందుబాటులో ఉందని ఆమె తెలిపారు. ఇమేజ్ గైడెడ్ బ్రాకీథెరపీ ద్వారా కణితి పరిమాణానికి తగినంత రేడియేషన్‌ను అత్యంత ఖచ్చితంగా అందిస్తున్నామని, అనుభవజ్ఞులైన మెడికల్ ఫిజిసిస్టులు మరియు సాంకేతిక నిపుణుల పర్యవేక్షణలో రోగి భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు.క్యాన్సర్ పట్ల అనవసర భయాలను దూరం చేసి అవగాహన పెంచుకోవాలని డాక్టర్ హరిప్రియ సూచించారు. ఆధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్న మెడికవర్ హాస్పిటల్స్ వంటి సంస్థల్లో సమయానికి చికిత్స పొందితే క్యాన్సర్‌ను జయించడం పూర్తిగా సాధ్యమేనని ఆమె తెలిపారు. డాక్టర్ జి.హరి ప్రియా అన్నారు.

మండలం కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమం

విశాలాంధ్ర-రాపూరు:కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి నెలలో మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రం లో మండల ప్రజా పరిషత్ కార్యాల య ప్రాంగణం లో మండల అభివృద్ధి అధికారిణి భవాని, అద్వార్యంలో మండల పరి పాలనాధికారి దశరధరామిరెడ్డి,రాపూరు పంచా యతీ కార్యదర్శి కవిత,మండల పరిషత్ సిబ్బంది,సచివాలయం సిబ్బంది స్థానిక ప్రజాప్రతినిధులు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మరియు మైనారిటీ యునైటెడ్ ఫోరం జిల్లా అధ్యక్షురాలు మరియు రాపూరు మేజర్ పంచాయతీ 7 వ వార్డు సభ్యురాలు సయ్యద్ ఆరీఫా, స్థానికులతో ఎంపిడిఓ భవాని మాట్లా డుతు.పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. పరిశుభ్రత గురించి నేను వెసిన ముందడ గు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రన్ని శుభ్రపరచ డంలో సహాయం చేస్తుందని,ఇప్పటి నుండి నా తోటివారికికూడాపరిసరా లు మరియు నివాసాల ద్వారా ఉత్పన్నమయ్యే వ్యర్థాలను వనరు లు గా ఉపయోగిస్తూ స్వయం ఉపా ధి మరియు వాణిజ్య అవకాశాలు వంటి అంశాలపై అవగాహన కల్పిం చె దిశగా ప్రయత్నిస్తానని,మైన ఆంధ్రప్రదేశ్ ను స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేటట్లుగా నా వంతు కృషి తెస్తానని ప్రమాణం చెస్తంన్నా ను.అని ప్రతిజ్ఞ చేయించారు.

వలేటివారిపాలెంలో ప్రజాదర్బార్

రైతుల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర-వలేటివారిపాలెం. వలేటివారిపాలెం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో శనివారం ప్రజాదర్బార్ నిర్వహించగా, కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హాజరై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలు ఎక్కువగా భూ సమస్యలపై ఎమ్మెల్యేకు ఫిర్యాదులు చేశారు. వివాదాస్పదం లేని, అధికారుల తప్పిదం వల్ల జరిగిన సమస్యలను వెంటనే పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలని అధికారులకు ఎమ్మెల్యే నాగేశ్వరరావు సూచించారు. రైతుల బాధలను అర్థం చేసుకోవాలన్నారు. ప్రజా దర్బార్ లో వచ్చే అర్జీలన్నీ ముఖ్యమంత్రి కార్యాలయం లాగిన్ లో నమోదు చేస్తున్నట్లు చెబుతూ... ప్రతి అర్జీ పరిష్కారం అయ్యేవరకు పర్యవేక్షణ చేస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా, ఆన్లైన్ లో తప్పులు, భూముల విస్తీర్ణంలో హెచ్చుతగ్గులు, కొన్నిచోట్ల భూములు 22ఏ లో నమోదు కావడం, మ్యుటేషన్లు లాంటి సమస్యలపైనే రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. నెలల తరబడి అర్జీలు ఇవ్వటమే తప్ప పరిష్కారం కావడం లేదని అన్నారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయం కారణంగానే తప్పులు దొర్లాయని అన్నారు. రీసర్వేల్లో జరిగిన తప్పులను సరిదిద్దడానికే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వీటివల్ల పంట రుణాలు ఇవ్వటానికి కూడా బ్యాంకులు అభ్యంతరం తెలుపుతున్నాయని, ఆ విషయాన్ని ఇటీవల కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అధికారులు ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలాగా పనిచేయాలని, ఈ అర్జీల పరిష్కార బాధ్యత కూడా అధికారులదేనని నాగేశ్వరరావు అన్నారు. రైతులు ఇచ్చిన ప్రతి అర్జీని ఎమ్మెల్యే క్షుణ్ణంగా పరిశీలించి, వారి ఆవేదనను విన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో శంకరరావు తహసీల్దార్ నయీమ్ అహ్మద్, అగ్రికల్చర్ ఏడి శేషారెడ్డి, మండల వెటర్నరీ అధికారి చెన్నకేశవులు, గుడ్లూరుసీఐ మంగారావు,ఎస్ ఐ మరిడి నాయుడు,డిప్యూటీ తహసీల్దార్ మధుబాబు, పీ ఆర్ ఏఈ శ్రీనివాసులు,గ్రామ సర్పంచ్ సాధు శ్రీలత వలేటివారిపాలెం మండలం పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, గ్రామ పార్టీ అధ్యక్షుడు కాకుమాని ఆంజనేయులు, గుత్తా మహేశ్వరరావు, వలేటి నరసింహం, వలేటి శ్రీధర్ నాయుడు, వలేటి మధు, మన్నం మాధవ, నవులూరి రాజా రమేష్, ఘట్టమనేని లక్ష్మీనరసింహం, చెరువుపల్లి మాల్యాద్రి, చెరువుపల్లి సాంబయ్య,ప్రగడ శీను, ప్రగడ మోహన్, పంది లక్ష్మీ నారాయణ, చెంచు శ్రీనివాసులు, పాలేటి రవి, యల్లంపల్లి భరత్, కూడలి బాస్కర్, కామినేని అశోక్, మోదేపల్లి నారాయణ,మన్నం కృష్ణ, పిల్లి రామచంద్రా రెడ్డి, వడ్లమూడి వెంకటేశ్వర్లు, వడ్లమూడి వెంకట్రావు, శనివారపు మాల్యాద్రి రెడ్డి, లింగాలదిన్నె వెంకటేశ్వరరెడ్డి, మండలంలోని అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు..

స్వచ్ఛత అనేది ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత:ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి పరిశుభ్రతే దైవత్వమనే పెద్దల మాటను ఆచరణలో నిజం చేసి చూపాలన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్ సందర్భంగా ఆమె బుచ్చిరెడ్డి పాళెం మండలం జొన్నవాడ గ్రామంలో పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. జొన్నవాడ కామాక్షమ్మ ఆలయ పరిసరాలలో ఆమె స్వయంగా చీపురు పట్టి వీధులు శుభ్రం చేసి స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమానికి బ్రాండ్ అంబాసిడర్ లా మారారు. అనంతరం ప్రజలచే పరిసరాల పరిశుభ్రత ప్రాధాన్యతను తెలియచేసే స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ పరిశుభ్రత నిత్య జీవితంలో భాగం కావాలన్నారు.స్వచ్ఛత అనేది ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పెద్దలు పిల్లలకు పరిసరాల శుభ్రత పై అవగాహన కల్పించాలని కోరారు.పరిసరాల ప్రశుభ్రతే లక్ష్యంగా సిఎం చంద్రబాబు నాయుడు, ప్రధాని నరేంద్ర మోడి లు తలపెట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ - స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని గ్రామ స్థాయిలో స్థానిక ప్రజా ప్రతినిధులు,నాయకులు, అధికారులు కలిసి నిర్వహించి పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. జొన్నవాడ కామాక్షమ్మ ఆలయానికి వచ్చే భక్తులు ఎక్కడంటే అక్కడ వ్యర్థాలు వేయకుండా ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలన్నారు. ఒక భక్తుడు ఆలయ ప్రాంగణంలో పడి వున్న కాగితాన్ని మనం తీసి డస్ట్‌బిన్‌లో వేసినా అది మనం అమ్మవారికి చేసే నిజమైన సేవ అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జొన్నవాడ ఆలయ ఛైర్మెన్ తిరుమూరు అశోక్ రెడ్డి. సర్పంచ్ పెంచలయ్య, ఆలయ ఇఓ శ్రీనివాసులు రెడ్డి,బుచ్చి మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ,టిడిపి సీనియర్ నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి,రాష్ట్ర చేనేత సంఘ నాయకులు కెవి శేషయ్య, జొన్నవాడ ఆలయ పాలకమండలి సభ్యులు మరియు స్థానిక టిడిపి, బిజెపి,జనసేన నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి శ్రీకారం

విశాలాంధ్ర-కావలి: సమస్య మీది పరిష్కారం మాది అనే నినాదంతో అభివృద్ధి బాటలో దూసుకుపోతున్న కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి కావలి రూరల్ మండలంలో శనివారం విస్తృతంగా పర్యటించారు. గ్రామగ్రామాన తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, ప్రత్యక్షంగా పరిష్కార దిశగా అడుగులు వేస్తున్నారు.ఈ క్రమంలో కావలి పట్టణం వెంకయ్యగారి పాలెం నుంచి కావలి రూరల్ మండలం పెద్ద రాముడుపాలెం వరకు కీలకమైన షార్ట్‌కట్ రూట్ ఏర్పాటుకు ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి శ్రీకారం చుట్టారు. సుమారు 6 కిలోమీటర్ల పొడవున, రూ.8 కోట్ల అంచనా వ్యయంతో తారు రోడ్డు నిర్మాణానికి సంబంధించి అధికారులు, పార్టీ నాయకులతో కలిసి రూట్‌ను పరిశీలించారు. అనంతరం పెద్ద రాముడుపాలెం బీచ్ రోడ్డులో పరిశీలించారు,కొత్త సత్రం రెడ్డిపాలెంలో నూతనంగా నిర్మిస్తున్న రాములవారి గుడిని పరిశీలించారు..కొత్త సత్రం ఆనేమడుగు రోడ్డును పరిశీలించి గ్రామస్తులతో ఎమ్మెల్యే మాట్లాడారు .. కొత్త సత్రం ఆనేమడుగు 3 కిలోమీటర్లు రోడ్డు వేస్తే ప్రయాణానికి చాలా సులభంగా ఉంటుందని ఎన్నో సంవత్సరాలు నుంచి రోడ్డు లేక ఇబ్బంది పడుతున్నామని రోడ్డు వేపించాలని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ని గ్రామస్తులు కోరారు... త్వరలో రోడ్డు ఏపిస్తారని గ్రామస్తులకు మాట ఇచ్చిన ఎమ్మెల్యే కృష్ణారెడ్డి ..రోడ్డు మార్గంలో ఉన్న బురద నీరు, మోకాళ్ల లోతు నీటిలో కూడా బైక్‌పై ప్రయాణిస్తూ ఎమ్మెల్యే స్వయంగా పరిస్థితులను పరిశీలించారు. అక్కడికక్కడే అధికారులను అడిగి సమస్యలపై పూర్తి సమాచారం తీసుకున్నారు.అలాగే స్థానిక నాయకులు,గ్రామ ప్రజలతో మాట్లాడి రోడ్డు ఎలా వేస్తే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందో వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు..ఈ సందర్భంగా స్థానిక నాయకులు ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తో మాట్లాడుతూ,ఎన్నో సంవత్సరాలుగా అనేక మంది నాయకులను అడిగి అలసిపోయామని ఎమ్మెల్యేకు వివరించగా, వెంటనే స్పందించిన కావ్య కృష్ణారెడ్డి తక్షణమే అధికారులతో, పార్టీ నాయకులతో చర్చించి వర్క్ త్వరలో ప్రారంభించే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు..ఈ నిర్ణయంతో గ్రామ ప్రజల్లో హర్షం వ్యక్తమైంది.ప్రజల కష్టాలను కళ్లారా చూసి, మోకాలిలోతు నీళ్లలో తిరిగి సమస్యలను తెలుసుకోవడం ద్వారా ప్రజల ఎమ్మెల్యేగా కావ్య కృష్ణారెడ్డి మరోసారి తనను తాను నిరూపించుకున్నారని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ షార్ట్ కట్ రోడ్డు పూర్తయితే కావలి పట్టణం నుంచి రూరల్ ప్రాంతాలకు రాకపోకలు మరింత సులభమవుతాయని, అభివృద్ధికి ఇది కీలకమవుతుందని వారు తెలిపారు.గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా, మాటలకే పరిమితం కాకుండా చర్యలతో ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పర్యటన ప్రజల్లో కొత్త ఆశలను రేకెత్తిస్తోంది..ఈ కార్యక్రమంలో.. కావలి ఎమ్మార్వో శ్రవణ్ శ్రావణ్ కుమార్, కావలి రూరల్ మండలం అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకట్రావు, టిడిపి సీనియర్ నాయకులు నాయుడు రాంప్రసాద్, ఉప్పల వెంకయ్య,గుడిపల్లి నారయ్య,తుళ్లూరు వెంకయ్య,తుమ్మలపెంట అధ్యక్షులు వాయిల మస్తాన్, ఉప్పాల దినేష్, ఎస్.కె రఫీ..వాయిల కనకయ్య,వాయిల జైపాల్,యల్లంగారి తాతయ్య, కాటంగారి రవీంద్ర,యల్లంగారి శీను, రెడ్డిపాలెం శీను..రెడ్డిపాలెం రమేష్..తదితరులు వున్నారు.

స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛభారత్ పరిసరాల పరిశుభ్రత ప్రధానం

విశాలాంధ్ర-తోటపల్లి గూడూరు: తోటపల్లి గూడూరు మండలంలోని వరిగొండ పంచాయతీలో మూడవ శనివారం సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని జిల్లా పంచాయితీ అధికారిని వసుమతి పరిశీలించారు.ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులకు,పంచాయతీ అధికారులకు పలు సూచనలు అందజేశారు. .పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే అందరు ఆరోగ్యం బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ అధికారులు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

రిలే నిరాహార దీక్షలో విశ్రాంత ఉపాధ్యాయులు

విశాలాంధ్ర-కలువాయి : నెల్లూరు జిల్లా కలువాయి మండలాన్ని తిరుపతి జిల్లాలో విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ జేఏసీ ఆధ్వర్యంలో నిరసనలు కొనసాగుతున్నాయి..ఈ నిరసనల్లో భాగంగా శనివారం కలువాయి మండలంలో విశ్రాంతి ఉపాధ్యాయులు పాల్గొని రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు.. అనంతరం విద్యార్థులు జేఏసీ సభ్యులు కలసి నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకుని ర్యాలీ నిర్వహించారు. కలువాయి మండలాన్ని తిరుపతి జిల్లాలో కలపడం వల్ల త్రాగునీటి, సాగునీటి సమస్యలు తీవ్రమవుతాయని, రవాణా సౌకర్యాల పరంగా కూడా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని జేఏసీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ప్రజల సమస్యలను అర్థం చేసుకొని, కలువాయి మండలాన్ని నెల్లూరు జిల్లాలోనే కొనసాగించాలని కోరుకుంటున్నారు. రిలే నిరాహార దీక్షకు వెంకటగిరి నియోజకవర్గ బిజెపి కన్వీనర్, మరియు రాష్ట్ర వర్గ సభ్యులు ఎస్ఎస్ఆర్ నాయుడు మద్దతు తెలిపారు.

సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కావలి: సమస్యలు పరిష్కరించేందుకు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి అన్నారు. శనివారం కావలి పట్టణంలోని 18వ వార్డులో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వార్డ్ లో నుంచి వచ్చిన ప్రజలతో వినతులను స్వీకరించారు. ప్రజలు నిర్భయంగా తమ సమస్యలను తెలపాలని కోరారు. అప్పుడే సమస్యలు పరిష్కారం అవుతా యన్నారు. స్వీకరించిన వినతులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికా రులను ఆయన ఆదేశించారు.

విద్యార్థులు వ్యక్తి గత ఆరోగ్య సూత్రాలు పాటించాలి

విశాలాంధ్ర-కావలి: సమాజంలో ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని పేరెంట్స్ కమిటీ కో ఆప్షన్ సభ్యులు యం. మాలకొండారెడ్డి పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ముస్తాబు అనే కార్యక్రమాన్ని కావలి గిరిజన గురుకుల బాలుర పాఠశాల లో నిర్వహించారు. ఈ సందర్భంగా మాలకొండారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు నైతిక విలువలు పాటిస్తూ వ్యక్తి గత పరిశుభ్రత ను పాటిస్తూ మంచి అలవాట్లను పెంపొందించుకొని పాఠశాల కు వెళ్ళాలి అని కోరారు. ప్రిన్సిపాల్ శ్యామ్ సుధాకర్ మాట్లాడుతూ వ్యక్తిగత ఆరోగ్య సూత్రాలు, మంచి అలవాట్లు క్రమశిక్షణ పెంచుకొని పాఠశాల విద్యను పూర్తి చేయాలని కోరారు. తదనంతరం స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమం లో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ ఛైర్మెన్ సుజాత ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి

ఈ శనివారం ఆదాయం రూ 6,17,122రూ

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలంలోని అయ్యవారిపల్లి పంచాయతీ లో కొలువుదీరి ఉన్న మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామిదేవస్థానంను దర్శించుకొనుటకు రాష్ట్రం నలుమూలలనుంచి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకొన్నారు.ఈ శనివారం భక్తులద్వారావివిధ రూపాలలో దేవస్థానం నకు వచ్చిన ఆదాయం 6,17,122రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఉపకమిషనర్, ఆలయకార్యనిర్వాహనాదికారిఎస్.చంద్రశేఖర్ తెలిపారు. అష్టోత్రం ద్వారా రూ5,850 రూ, కుంకుమార్చన ద్వారా రూ21,120లు , తలనీలాలద్వారా రూ 24,775 లు,వాహన పూజలద్వారా రూ.2,360లు , ప్రత్యేక దర్శనం ద్వారా రూ.1,89,200లు , స్థల పురాణం ద్వారా రూ.700లు,రూముఅద్దెలు ద్వారా రూ.23,520లు , కవర్లు ద్వారా రూ.6,450లు, లడ్డు ప్రసాదం ద్వారా రూ1,73,275లు,అన్న ప్రసాదముద్వారా రూ 1,59,756రూపాయలు, ఇతర విరాళాలు 10,116రూ, మొత్తం 6,17,122రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఉపకమీషనర్, ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎస్. చంద్రశేఖర్ తెలిపారు.

సిఆర్ ఎంటిల ఆత్మగౌరవ దీక్ష నిరసన

ధర్నాను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-కలువాయి : సమగ్ర శిక్ష పాఠశాల విద్యలో కీలకంగా పనిచేస్తున్న క్లస్టర్ రిజర్వ్ మొబైల్ టీచర్లు ఎదుర్కొంటున్న రేషనలైజేషన్‌ను ఆపాలని పాత పద్ధతిలోనే ఆయా కాంప్లెక్స్ లలో కొనసాగించాలని, ఉద్యోగ భద్రత కల్పించా లని, గ్రాడ్యుటీ మరియు ఎక్స్‌గ్రేషియా కల్పించాలని కోరుతూ తదితర సమస్యల పై ప్రభుత్వం స్పందించకపోవడం వలన సి ఆర్ ఎంటిల సమస్యలపైఈనెల22 తేదీన సోమవారం నాడు విజయవాడ ధర్నా చౌక్ వద్ద జరిగేని రసన ధర్నాఆత్మగౌరవ దీక్ష కార్యక్రమమును జిల్లాలోని క్లస్టర్ రిజర్వ్ మొబైల్ టీచర్లు హాజరై విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ తుమ్మల నాగేశ్వరరావు కోరారు.

ఎరువుల దుకాణాలు తనిఖీలు

విశాలాంధ్ర-లింగసముద్రం: మండలంలో చిన్న పవని మరియు పెదపావని గ్రామాల పరిధి లోని ఎరువులు మరియు విత్తనాల దుకాణాల తనిఖీల నేపథ్యంలో ఇన్చార్జ్ మండల వ్యవసాయ అధికారి సి. హెచ్. దుర్గ మండలంలోని ఎరువులు వ్యాపారులందరికీ ఎరువులు అధిక ధరకు అమ్మినా మరియు కృత్రిమ కొరత సృష్టించిన తగిన శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు తమకి కావలసిన ఎరువులు మండలంలోని లైసెన్స్ డీలర్ల వద్ద నిర్ణీత ధరకే ఎరువులను కొనుగోలు చేసి రసీదు పొందవలనని సూచించారు. అదేవిధంగా రైతులకు కావలసిన ఎరువులు తమ గ్రామ పరిధిలోని రైతు సేవా కేంద్రం ద్వారా తెప్పించి ఇవ్వబడుతుందని తెలియజేయడమైనది.

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి

వన్ మంత్ వన్ విలేజ్

విశాలాంధ్ర -మనుబోలు: రెవెన్యూ సమస్యల పరిష్కారానికి వన్ మంత్ వన్ విలేజ్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హిమన్ శుక్ల శ్రీకారం చుట్టారని తాహసిల్దార్ రమాదేవి పేర్కొన్నారు. శనివారం వీరంపల్లి పంచాయతీ రాజువోలుపాడు లో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని రికార్డులతో రెవెన్యూ అధికారులు గ్రామంలో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల నుండి అర్జీలను స్వీకరించారు. ఏ రైతు రెవెన్యూ సమస్యపై జిల్లా కేంద్రానికి వెళ్లకూడదని తాహసిల్దార్ పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో రైతుల సమస్య పరిష్కరించడమే కార్యక్రమం యొక్క ముఖ్య లక్ష్యం అన్నారు. పలు రెవెన్యూ సమస్యలను తాహసిల్దార్ దృష్టికి గ్రామ నాయకులు తీసుకువెళ్లారు. ఆమె సకాలంలో సమస్యలు పరిష్కారం చేస్తామంటూ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అరుణ్ తేజ, వీఆర్వో గుణశేఖర్ రైతులు మోటుపల్లి వెంకటేశ్వర్లు, హరినాథ్, రావుల రామయ్య, బుజ్జియ్య,యానాది నాయుడు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నూనె గింజల పంటపై అవగాహన

విశాలాంధ్ర- ముత్తుకూరు: నూనె గింజల ఉత్పత్తి పై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని మండలంలోని పల్లిపాడు దీన్నేలో నిర్వహించినట్టు మండల వ్యవసాయ అధికారి జోస్ నారాయణ తెలిపారు. శనివారంముత్తుకూరు మండలం పల్లెపాడు దిన్నే గ్రామంలో ఆత్మ సౌజన్యం తో ముత్తుకూరు వ్యవసాయ అధికారిని నూనెగింజల పంటలు,ఉద్యాన పంటలు, వాణిజ్య పంటలపై రైతులకు అవగాహనా పర్యటన నిర్వహించడం,పంటక్షేత్రాలను సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారిణి మాట్లాడుతూ ఈ పంటల సాగులో అభివ ృద్ధి చెందిన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం గురించి, అందుబాటులో ఉన్న ప్రభుత్వ రాయితీల గురించి రైతులకు వివరించడం జరిగిందన్నారు.వరితో పాటుగా. నూనె గింజలు, ఉద్యానవన, వాణిజ్య పంటలను సాగు చేయడం వలన రైతులకు తక్కువ నీటి వినియోగంతో ఎక్కువ భూమిని సాగు చేయడమే కాకుండా అధిక లాభాలను అర్జించడానికి అవకాశం ఉంటుందని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి మండల మైనారిటీ సంఘం అధ్యక్షులు షేక్ మౌలాలి, స్థానిక టిడిపి నాయకులు దండు శ్రీనివాసులు, పెంచలయ్య, గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రీనివాసులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ధ్యానం ఒక యోగం

- నేడు ప్రపంచ ధ్యాన దినోత్సవం

విశాలాంధ్ర-పులివెందుల: ప్రకృతి అందాల మధ్య ఉదయపు వెలుగుల్లో ప్రశాంత వాతావరణం. పచ్చని చెట్ల మధ్య ఓపెన్ గ్రౌండ్లో వివిధ వయసుల పురుషులు, మహిళలు, యువత పద్మాసనంలో కూర్చుని కళ్లు మూసుకుని ధ్యానంలో లీనమై ఉన్న దృశ్యం. ఆకాశం నీలంగా మెరిసిపోతూ, మృదువైన సూర్యకాంతి వారి ముఖాలపై ప్రశాంతతను ప్రతిబింబిస్తోంది. నేపథ్యంలో ధ్యానం గురించి తెలుసు కుందాం భౌతిక విజయాల వెనుక పరుగులు తీస్తున్న ఆధునిక జీవనంలో మనిషి అంతరంగ శాంతిని కోల్పోతున్నాడు. అటువంటి వేళ ధ్యానం మనస్సుకు ఊరట కలిగించే శాశ్వత మార్గంగా మారింది. ఈ నేపథ్యంలో ప్రతి సంవత్సరం డిసెంబర్ 21న ప్రపంచ ధ్యాన దినోత్సవంను ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. ధ్యానం అనేది నిశ్శబ్దంలో కూర్చోవడం మాత్రమే కాదు మనసుతో మనసే మాట్లాడుకునే సాధన. క్షణకాలం ధ్యానం చేస్తేనే ఆలోచనల అలజడి తగ్గి, ఏకాగ్రత పెరుగుతుంది. ఒత్తిడి, ఆందోళన, భయం వంటి సమస్యలను దూరం చేసే శక్తి ధ్యానానికి ఉందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఆధునిక వైద్య పరిశోధనలు కూడా ధ్యాన ప్రయోజనాలను ధృవీకరిస్తున్నాయి. రక్తపోటు నియంత్రణ, హృదయ ఆరోగ్యం మెరుగుదల, నిద్ర సమస్యల తగ్గుదల వంటి ఫలితాలు ధ్యానం ద్వారా సాధ్యమవుతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. అందుకే ధ్యానం ఇప్పుడు జీవనశైలిలో భాగంగా మారుతోంది. మనిషి రోజంతా ప్రపంచంతో మాట్లాడతాడు కానీ తనతో తాను మాట్లాడుకునే సమయం ఎంత..ఆ ఒక్క క్షణమే ధ్యానం. ఆ క్షణంలోనే మనస్సు ప్రశాంతతను పొందుతుంది. రోజుకు కొన్ని నిమిషాలు మనసుకు ఇచ్చే ఈ విరామమే జీవితాన్ని సరైన దిశలో నడిపిస్తుంది. ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ ధ్యానాన్ని అలవర్చుకుని, ఆరోగ్యకరమైన ఆలోచనలతో ప్రశాంత జీవితం వైపు అడుగులు వేయాలని నిపుణులు పిలుపునిస్తున్నారు. వేగవంతమైన జీవనశైలి, పెరుగుతున్న ఒత్తిడుల మధ్య మానసిక ప్రశాంతతకు మార్గం చూపుతున్న ధ్యానానికి ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు లభిస్తోంది. ధ్యానం ద్వారా మనస్సు ప్రశాంతతను పొందడమే కాకుండా, ఏకాగ్రత పెరుగుతుంది. రోజువారీ జీవితంలో ఎదురయ్యే ఆందోళన, ఒత్తిడి వంటి సమస్యలను అధిగమించేందుకు ధ్యానం దోహదపడుతుందని నిపుణులు సూచిస్తున్నారు. కేవలం ఆధ్యాత్మిక సాధనగానే కాకుండా, ఆరోగ్య పరిరక్షణకు కూడా ధ్యానం కీలకమని పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అందరూ ధ్యానాన్ని అలవర్చుకుంటే ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి బాటలు పడతాయని వైద్య నిపుణులు అభిప్రాయపడు తున్నారు.రోజుకు కనీసం కొన్ని నిమిషాలైనా ధ్యానం చేయడం ద్వారా మానసిక స్థైర్యం పెరిగి, జీవన నాణ్యత మెరుగవుతుందని వారు పేర్కొంటున్నారు.

మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్ఫూర్తిని రద్దుచేసి ఆ స్థానంలో

జిరాంజీ పేరుతో తెచ్చిన చట్టాన్ని రద్దు చేయాలి

విశాలాంధ్ర-సిద్దవటం : మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధిహామీ చట్టం స్ఫూర్తిని రద్దుచేసి ఆ స్థానంలో జిరాంజీ పేరుతో తెచ్చిన చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అన్వేష్ జిల్లా సహాయ కార్యదర్శి సురేష్ బాబు డిమాండ్ చేశారు. శనివారం ఉదయం సిద్ధవటం ఉప తాసిల్దారు మాధవిలతకు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి అన్వేష్ జిల్లా కార్యదర్శి సురేష్ బాబు మాట్లాడుతూ 2005లో మహాత్మా గాంధీ పేరుతో వచ్చిన గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి ఆ స్థానంలో కోట్ల మందికి హామీ లేకుండా గ్యారెంటీ అనే అంశాన్ని కాలరాసి, జాతిపిత మహాత్మా గాంధీ పేరు స్థానంలో జి రాంజీ పేరుతో తెచ్చిన నూతన చట్టం వల్ల 20 కోట్ల మంది గ్రామీణ పేదలకు తీవ్రమైన నష్టం జరుగుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. 2005 మహాత్మా గాంధీ పేరు మీద ఉన్న చట్టాన్ని యధా విధంగా అమలు చేసి ఆ చట్టాన్ని మరింత బలం చేస్తూ కుటుంబానికి రెండు వందల రోజులు పని కేంద్ర బడ్జెట్లో రెండున్నర లక్షల కోట్లు కేటాయించాలని నూతనంగా తెచ్చిన జి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో చలపతి, రమణ, ఓబుల ఓబులేష్ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మంగారి గోవింద మాంబ మాస కళ్యాణ మహోత్సవానికి విరాళం

విశాలాంధ్ర- బ్రహ్మంగారి మఠం : వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయంలో జరిగే మాస కళ్యాణ మహోత్సవానికి తాడిపత్రి వాస్తవ్యులు రాయంకి చంద్రశేఖర్ నాయుడు ఆయన సతీమణి లక్ష్మి శోభ వారి కుటుంబ సభ్యులు ఆలయంలో వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి గోవింద మాంబ మాస కల్యాణ మహోత్సవానికి విరాళాలను 100116 రూపాయలు ఆలయ సిబ్బందికి చెక్కును అందజేశారు. వారికి ప్రత్యేకంగా ఆలయ మర్యాదలతో బ్రహ్మంగారి ప్రత్యేక దర్శనం చేయించి తీర్థ ప్రసాదాలను ఆలయ అర్చకులు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యువత మేలుకో - చెడు వ్యసనాల నుండి నిన్ను నువ్వు కాపాడుకో

పోస్టర్లను విడుదల చేసిన బద్వేలు అర్బన్ సీఐ లింగప్ప

విశాలాంధ్ర - బద్వేలు : రాష్ట్రవ్యాప్తంగా యువతలో వేగంగా పెరుగుతున్న మాదక ద్రవ్యాల వినియోగం, గుట్కా-గంజాయి-మద్యం వంటి చెడు వ్యసనాల ప్రభావాన్ని అరికట్టేందుకు ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఒక సమగ్ర అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించింది. "హలో యువత మేలుకో - చెడు వ్యసనాల నుండి నిన్ను నువ్వు కాపాడుకో పేరుతో రూపొందించిన వాల్‌పోస్టర్‌ను బద్వేలు అర్బన్ సీఐ లింగప్ప సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్, బాలు, ఎఐవైయఫ్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్, సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.'ప్రతి రోజూ నమోదు అయ్యే కేసుల్లో పెద్ద సంఖ్య యువతలో వ్యసనాలకు సంబంధించినవే డ్రగ్స్, గుట్కా, మద్యం వంటి ఉపద్రవాలు ఆరోగ్యాన్ని మాత్రమే కాదువిద్యను, ఉపాధిని, భవిష్యత్తును, కుటుంబ శాంతిని పూర్తిగా నాశనం చేస్తున్నాయన్నారు. కుటుంబం-పాఠశాల-పోలీసులు-సమాజం కలిసి పనిచేస్తేనే వ్యసనాలకు అడ్డుకట్ట వేయగలం" అని తెలిపారు. సమాజం జాగ్రత్తగా నిలబడితేనే యువతకు ఆరోగ్యకరమైన భవిష్యత్తు నిర్మాణం సాధ్యం అవుతుందన్నారు. అందుకే ఆటలు, క్రీడలు, పుస్తకాలు, కళలు, సేవా కార్యక్రమాలు వంటి సానుకూల దారుల్లో యువతను నడిపించేందుకు మా ఉద్యమం కొనసాగుతుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షులు మునిరత్నం, జిల్లా సమితి సభ్యులు సుజన్ ఏఐఎస్ఎఫ్ నాయకులు రమణ,చందు, ప్రశాంత్, తరుణ్ పాల్గొన్నారు.

వ్యవస్థాపక అవకాశాలపై వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో "స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా పర్యావరణ రంగంలో స్వయం ఉపాధి మరియు వ్యవస్థాపక అవకాశాలు" అనే అంశం మీద శనివారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. జాతీయ సేవా పథకము కార్యక్రమ అధికారి డాక్టర్ జయమ్మ మాట్లాడుతూ ప్రతినెల మూడవ శనివారం ఈ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం కళాశాల తరపున నిర్వహిస్తున్నామన్నారు. వ్యర్థాల నిర్వహణ, సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తులు, నీటి సంరక్షణ, నిర్వహణ, పునరుత్పాదక ఇంధనం వంటి స్వయం ఉపాధి మరియు వ్యవస్థాపక అవకాశాలపై వివరించారు. కార్యక్రమం సందర్భంగా విద్యార్థులకు "పర్యావరణ సమస్యలకు పరిష్కారాలు, కార్యక్రమంలో అధ్యాపకుడు డాక్టర్ సాయి శ్రీనివాస్, కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు పాల్గొన్నారు.

పులివెందులలో జగన్ ముందస్తు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలోని జయమ్మపార్కులో శనివారం నూర్‌బాషా సంఘం అధ్యక్షులు రసూల్ ఆధ్వర్యంలో వైసిపి అధినేత జగన్ ముందస్తు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ పెద్దలతో ప్రార్థనలు నిర్వహించారు. అలాగే ఓటు రసూల్ నేతృత్వంలో భోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, మాపీరా, నారాయణస్వామి, రాష్ట్ర గిరిజన ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు మోట రాజశేఖర్, దేరంగుల చంద్రమౌళి, నాగరాజు, వైసిపి నాయకులు, ముస్లిం మైనార్టీ పెద్దలు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పథకంలో మార్పులను వ్యతిరేకిస్తూ

కడప కలెక్టరేట్ వద్ద జరుగు ఆందోళనను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కడప రూరల్ : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేంద్రం చేస్తున్న సవరణలకు వ్యతిరేకంగా వామపక్ష పార్టీలు చేపట్టిన రాష్ట్రవ్యాపిత ఆందోళనలో భాగంగా ఈనెల 22న కడప కలెక్టరేట్ వద్ద ఆందోళన జయప్రదం చేయాలని శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, సిపిఎం నగర కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి, రమణయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సి సుబ్రహ్మణ్యం అన్వేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్టబద్ధ హక్కుగా ఉన్న ఈ పథకాన్ని రద్దు చేసేందుకు కేంద్రం చేస్తున్న కుట్రలను వామపక్షాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. యుపిఎ ప్రభుత్వంపై ఆనాడు వామపక్షాలు తీసుకువచ్చిన ఒత్తిడి ఫలితంగా రూపుదిద్దుకున్న మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధిహామీ చట్టం మౌలిక స్వభావం కేంద్ర ప్రభుత్వం మారుస్తున్నది. వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ ర్ అండ్ అజీవిక మిషన్ (విబి-జి రాం జి) పేరుతో ఉపాధిహామీ పథకానికి "రాంరాం" పలకనున్నది. పని హక్కుగా ఉన్న పాత చట్టాన్ని మార్చి ఇదొక సాధారణ పథకంగా అమలు చేయనున్నారు. ఇప్పటి వరకు వ్యవసాయ కార్మికులకు డిమాండ్ను బట్టి ఉపాధి కల్పించే విధానాన్ని మార్చివేసి అవసరాన్ని (సప్లయిని) బట్టి పనులు పెట్టడం అంటే ఈ పథకం మౌలిక స్వభావాన్ని నిర్వీర్యం చేయడమే. పనిదినాలు 100 నుండి 125 రోజులకు పెంచనున్నట్లు చెప్పడం ప్రజలను మభ్యపెట్టేందుకే. ఉపాధి కార్డులను హేతుబద్దీకరిస్తున్నామన్న పేరుతో పెద్ద సంఖ్యలో గ్రామీణ కుటుంబాలను మినహాయిస్తున్నారు. ఇప్పటికే యంత్రాలు కేటాయించి కూలీల డిమాండ్ తగ్గించారు. వ్యవసాయ పనులు రద్దీగా ఉండే సమయాలలో 60 రోజుల ఉపాధిని నిలుపుదల చేయడం వలన అత్యంత అవసరమైన సమయాలలో గ్రామీణ కార్మికులకు పని నిరాకరించబడుతుంది. తద్వారా వారిని భూస్వాములపై ఆధారపడేలా చేయడం గర్హనీయం అన్నారు.యంజిఎస్ఆర్ఈజిఏగా ఉన్న ఈ పథకం పేరును మార్చడం మహాత్ముడిని అవమానించడమే.ఉపాధి హామీ పథకం అమలులో కీలకమైన రాష్ట్రాల భాగస్వామ్యం కొత్త బిల్లు వల్ల నామమాత్రంగా మారుతుంది. మరోవైపు 10 నుండి 40 శాతానికి రాష్ట్రాలపై భారం పెంచారు. ఈ పథకం అమలుకు ఇప్పటి వరకు కేంద్రం ఇస్తున్న 90% నిధులను 60 శాతానికి తగ్గించి రాష్ట్రాలపై వేల కోట్ల అదనపు భారం వేస్తున్నారు. మన రాష్ట్రంపై ఏటా సుమారు నాలుగు వేలకోట్లు అదనపు భారం పడనుంది. మోడీ ప్రభుత్వానికి కీలక మద్దతుగా వున్న తెలుగుదేశం, జనసేన పార్టీలు కొత్త ఉపాధి బిల్లును ఉపసంహరించుకునేటట్లు కేంద్రంపై ఒత్తిడి తేవాలని వామపక్షాలు కోరుతున్నాయి అన్నారు.డిసెంబర్ 22న కడప కలెక్టరేట్ వద్ద జరుగు ఆందోళన జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

మహిళా ఆర్థిక స్వావలంబనకు భారతి సిమెంట్ నిరంతరం కృషి

ఈ ప్రాంత అభ్యున్నతికి భారతి సిమెంట్ కట్టుబడి ఉంది - భారతి సిమెంట్ సిఎస్ఆర్ హెడ్ నితీశ్వర్ కుమార్

తిప్పలూరు అభివృద్ధికి భారతి సిమెంట్ విశేష కృషి -మాజీ వ్యవసాయ సలహాదారులు అంబటి క్రిష్ణారెడ్డి

టైలరింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు ప్రధానం -భారతి సిమెంట్ చీఫ్ మేనేజర్ పి.భార్గవ్ రెడ్డి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మహిళల ఆర్థిక స్వావలంబన, మహిళా సాధికారతకు భారతి సిమెంట్ నిరంతరం కృషి చేస్తుందని.. అందులో భాగంగానే 120 మంది మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ ఇప్పించామని భారతి సిమెంట్ చీఫ్ మేనేజర్,ఐ.ఆర్ అండ్ పి.ఆర్. హెచ్.ఓ.డి. పేర్ల భార్గవ్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని తిప్పలూరు ఆర్బీకేలో భారతి సిమెంట్ సీ.ఎస్.ఆర్ ఆర్థిక సహకారంతో పెయిడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి పెయిడ్ సంస్థ అధ్యక్షులు కె. నాగేశ్వర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన భార్గవ్ రెడ్డి మాట్లాడుతూ భారతి సిమెంట్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ క్రింద ఫ్యాక్టరీ పరిసర ప్రాంతాలలో అనేక అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న మహిళలను అభినందించారు. త్వరలోనే మహిళల కోసం మరికొన్ని కార్యక్రమాలకు కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. విశిష్ట అతిథి, భారతి సిమెంట్ సిఎస్ఆర్ హెడ్ నితీశ్వర్ కుమార్ మాట్లాడుతూ భారతి సిమెంట్ సిఎస్ఆర్ సహకారంతో,పెయిడ్ ఎన్జీఓ ఆధ్వర్యంలో 100 రోజుల క్షయ వ్యాధి నిర్మూలన ప్రచారంలో భాగంగా ఉచిత వైద్య శిబిరంతో పాటు ఉచితంగా గళ్ళ,రక్త పరీక్షలు నిర్వహించామని చెప్పారు. ఈ ప్రాంత అభివృద్ధికి భారతి సిమెంట్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే భారతదేశం కూడా అభివృద్ధి పథంలో పయనిస్తుందని అన్నారు. నేర్చుకున్న కుట్టు శిక్షణను కొనసాగించి ఆర్థికంగా కుటుంబానికి చేదోడు వాదోడుగా నిలవాలని మహిళలకు సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ వ్యవసాయ సలహాదారులు అంబటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ తిప్పలూరు అభివృద్ధికి భారతి సిమెంట్ యాజమాన్యం చేస్తున్న కృషిని ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులోనూ ఇదే విధంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. తాను కూడా తమ శక్తి మేరకు ఈ ప్రాంత అభివృద్ధికి సొంత నిధులను ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు అతిథులు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. అతిథులకు శాలువా కప్పి, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెయిడ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కె. నాగేశ్వర్ రెడ్డి, భారతి సిమెంట్ సి.ఎస్.ఆర్ వింగ్ డి.మదన్ రెడ్డి, పెయిడ్ సంస్థ డైరెక్టర్ మన్యం చలపతి రావు, అడ్వైజర్ చిగిచర్ల రవీంద్రారెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ సిహెచ్. విజయ భాస్కర రావు, సూపర్వైజర్ ఆదినారాయణ రెడ్డి, టైలరింగ్ శిక్షకురాలు ఈశ్వరమ్మ, మొబిలైజర్ రామ తులసి, కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు పాల్గొన్నారు.

పోలియోను నిర్మూలిద్దాం- ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందిద్దాం

విశాలాంధ్ర-పులివెందుల: పల్స్ పోలియో అనేది భారతదేశంలో పోలియో మైలిటిస్‌ను నిర్మూలించడానికి భారత ప్రభుత్వం స్థాపించిన ఒక రోగనిరోధక ప్రచారం. 1988లో ప్రపంచ ఆరోగ్య అసెంబ్లీ తీర్మానం తర్వాత 1988లో పోలియో నిర్మూలనకు ప్రపంచ చొరవతో పల్స్ పోలియో ప్రారంభించబడింది, 1995లో భారతదేశంలో పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమం ప్రారంభించబడింది. అందువల్ల పోలియోతో పోరాడటానికి ప్రతి సంవత్సరం ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలందరికీ టీకాలు వేయడం జరుగుతుంది. బాల్య టీకాలు ఆధునిక వైద్యశాస్త్రం సాధించిన గొప్ప విజయాలలో ఒకటి. నిజానికి, టీకాలు వేసిన పిల్లలకు తల్లిదండ్రులు ఇకపై తమ బిడ్డ మరణం లేదా కోరింత దగ్గు, పోలియో, డిఫ్తీరియా, హెపటైటిస్ లేదా ఇతర ఇన్ఫెక్షన్ల వల్ల వైకల్యం గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేకుండా పోయింది. రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం పోలియో కార్యక్రమం జరుగనుంది.జరుగుతోంది. ఈ సందర్భంగా ఐదేళ్ల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయనున్నారు. ఇప్పటికే అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు, అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామీణ ఆరోగ్య ఉపకేంద్రాల పరిధిలో అర్హులైన చిన్నారులను గుర్తించి ఏర్పాట్లు పూర్తి చేశాయి. పోలియో వంటి ప్రాణాంతక వ్యాధిని పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. ఒక్కసారి వచ్చిన పోలియో వ్యాధి జీవితాంతం వికలాంగతకు దారితీసే ప్రమాదం ఉండటంతో, పోలియో చుక్కలు చిన్నారులకు రక్షణ కవచంలా పనిచేస్తాయి. పోలియో వైరస్ నుంచి చిన్నారులకు సంపూర్ణ రక్షణ శాశ్వత వికలాంగతను నివారించే అవకాశం శరీర రోగనిరోధక శక్తి పెరుగుదల భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవితాన్ని ప్రసాదిస్తుంది. జలుబు, జ్వరం ఉన్నా కూడా పోలియో చుక్కలు వేయించవచ్చు ఇప్పటికే చుక్కలు వేసినా మళ్లీ వేయించాల్సిందే సమీపంలోని పోలియో కేంద్రానికి తప్పకుండా తీసుకువెళ్లాలి. కార్యక్రమంలో ప్రతి తల్లిదండ్రుడు బాధ్యతగా పాల్గొని తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించడం ద్వారా రాష్ట్రాన్ని పోలియో రహితంగా నిలబెట్టేందుకు సహకరించాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పిలుపునిచ్చారు

పరిశుభ్రతతోనే ఆరోగ్యం, ఆయుస్సు

ప్రిన్సిపల్ ప్రియా జ్యోతి మోడీ

విశాలాంధ్ర -మైలవరం : వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం మరియు ఆయుస్సుతో ఉండవచ్చునని గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ప్రియ జ్యోతి మోడీ పేర్కొన్నారు. శనివారం ఉదయం మైలవరం లోని గురుకుల పాఠశాల విద్యార్థినిలకు సారా కార్యక్రమంలో భాగంగా ముస్తాబు ను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రియ జ్యోతి మోడీ మాట్లాడుతూ శుభ్రతే ఆరోగ్యం-ఆరోగ్యమే ఆయుస్సు అనే నినాదంతో విద్యార్థినీలకు వ్యక్తిగత పరిశుభ్రత, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం ,పరిసరాల పరిశుభ్రత పట్ల ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి,అపరిచిత వ్యక్తులతో ఎలా వ్యవహరించాలో మొదలగు విషయాలపై అవగాహన కల్పించి స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ముస్తాబు కార్యక్రమునకు సంబంధించి పరిశుభ్రతను పాటిస్తూ శుభ్రంగా ఉన్న విద్యార్థినిలకు తరగతికి ఒకరిని చొప్పున మొత్తం ఆరుగురు విద్యార్థినీలను స్టార్లుగా గుర్తించి వారిని అభినందించారు. అనంతరం ప్రతి తరగతి గదిని క్షుణంగా పరిశీలించి విద్యార్థినిలకు, సిబ్బందికి తగిన సలహాలు,సూచనలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

హరిత ఉపాధిపై అవగాహన

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణ పరిధిలోని రోటరీపురం వద్ద మురుగనీటి శుద్దిజలకర్మాగారం వద్ద ద్రవ్య వ్యర్థ నిర్వహణ, హరిత ఉపాధిపై శనివారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. శానిటేషన్ కార్మికులు, వ్యర్థ సేకరించేవారికి ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించారు. మురుగునీటి ప్రాసెసింగ్, నిర్వహణను ప్రత్యక్షంగా చూపించారు .భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని ప్రజల పూర్తి సహకారం అందించాలని ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనరు రాముడు కోరారు. కార్యక్రమంలో రెవెన్యూ డివిషనల్ అధికారి చిన్నయ్య, మునిసిపల్ చైర్మన్ డా వి వర ప్రసాద్, వైస్ చైర్మన్ ఎస్ హఫీజుల్లా, కౌన్సిలర్లు పార్నపల్లి కిషోర్,కోడి రమణ,రాజశేఖర్ రెడ్డి,కో ఆప్షన్ మెంబర్ చంద్ర మౌళి, రాష్ట్ర హజ్ కమిటీ మెంబర్ మహబూబ్ భాష, జిల్లా గ్రంథాలయ చైర్మన్ భాను ప్రకాష్, పురపాలక పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

విశాలాంధ్ర-వేంపల్లి: ప్రభుత్వ ఆదేశానుసారముగా "స్వచ్ఛ్ ఆంధ్ర-స్వర్ణాంధ్ర "కార్యక్రమంలో భాగంగా ఈరోజు "పర్యావరణం ద్వారా కలిగే అవకాశములు "అంశం మీద ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ కళాశాలలో కార్యక్రమాలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ శ్రీ.ఎస్. నాగేంద్ర తెలియచేశారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మన సమీపంలో లభించే వ్యర్థాలను గుర్తించి, వాటిని ఉపయోగించి పున ప్రక్రియను జరిగించి, వ్యర్థాల ద్వారా కలిగే కాలుష్యాన్ని నివారిస్తూ క్రొత్త వస్తువులను చేయగలిగినప్పుడు పర్యావరణ సమతుల్యత ఏర్పడుతుందని, ఈ దిశగా మనమందరం ఆలోచించాలని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎం ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో కళాశాలలో పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. పర్యావరణం మీద విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులను పరిశీలించి బహుమతులు అందజేయడం జరిగినది. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్. కే. సతీష్, డాక్టర్ సి .మల్లేశ్వరమ్మ ,డాక్టర్. ఎల్. నాగలక్ష్మి దేవి , డాక్టర్. మాధవరావు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

బ్రిడ్జి పనులను పరిశీలించిన మాజీ ఎమ్మెల్సీ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండల కేంద్రంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం సమీపంలోని శ్రీవెంకయ్యస్వామి ఆలయం ఎదురుగా ఉన్న గుంజన పై 5 కోట్ల 70 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను శనివారం తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్ క్షేత్రస్థాయిలో బ్రిడ్జి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణం కొరకు నిధులు మంజూరు కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకుపోయి చాలా కష్టపడ్డామన్నారు. బ్రిడ్జి పనులు పూర్తి అయితే గుంజన ఇవతల వైపు ఉన్న గుర్రప్ప ఎస్టీ కాలనీ వాసులకు,భూములు ఉన్న రైతులకు ఇబ్బందులు తొలగి పోతాయన్నారు. బత్యాల వెంట తెలుగుదేశంపార్టీ నాయకులు పోతురాజు నవీన్,నార్జాల హేమరాజ్, శ్రీకారం శివయ్య, మనోహర్, సుమన్, మల్లిఖార్జున, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

చిలమకూరు పాఠశాలలో ముస్తాబు

విశాలాంధ్ర- ఎర్రగుంట్ల : మండల పరిధిలోని చిలమకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ముస్తాబు కార్యక్రమం జరిగింది. ముస్తాబు పై ఎంపీడీవో వెంకటరమణయ్య వివరించడంతో పాటు స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. గ్రామ సర్పంచు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిండు జీవితానికి రెండు చుక్కలు

విశాలాంధ్ర - వేముల : డిసెంబర్ 21 (ఆదివారం) చేపట్టే పోలియో చుక్కలు కార్యక్రమంనకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు వేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డా.శరణ్య, అఫ్రీన్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీహెచ్‌సీ పరిధిలో 32 పీపీఐ కేంద్రాలు, హై రిస్క్ ప్రాంతాల్లో ఒక మొబైల్ వాహనం ద్వారా 2495 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడానికి ఏర్పాట్లు చేయడం జరిగింది. కనుక అప్పుడే పుట్టిన బిడ్డ నుండీ 5 సంవత్సరాల లోపు పిల్లలు అందరికి వారి తల్లి దండ్రులు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించుకోవాలి, పోలియో చుక్కలు కేంద్రానికి వచ్చి పోలియో చుక్కలు వేయించుకోని పిల్లలను గృహ దర్శనంలో గుర్తించి వారికి కూడా సిబ్బంది ద్వారా పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు సహకరించి విజయవంతం చేయాలని కోరారు.

స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

విశాలాంధ్ర -గోపవరం : స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా గోపవరం గ్రామ పంచాయతీలో మండల స్థాయి అధికారుల, ప్రజా ప్రతినిధులు, ప్రజలు,స్కూల్ విద్యార్థులు సిబ్బంది, అంగన్వాడీ వర్కర్స్, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు సచివాలయ సిబ్బందితో బ్యానర్ ప్రదర్శిస్తూ స్లోగన్లతో ర్యాలీగా గోపవరం గ్రామము యందు మానవహారం చేసి ప్రతిజ్ఞ ను చేయించారు పరిసరాలు నివాసాల ద్వారా ఉత్పన్నవ ఎయ్యే వ్యర్థాలను వనరులుగా ఉపయోగిస్తూ స్వయం ఉపాధి వాణిజ్య అవకాశాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. బేతయపల్లి గ్రామ పంచాయతీలోని పి.పి.కుంట గ్రామములో స్పెషల్ శానిటేషన్ ప్రోగ్రాం చేయించారు.

ఈ-పంట నమోదు చేయించుకోవాలి

విశాలాంధ్ర-తొండూరు: ప్రస్తుతం సాగులో ఉన్న ప్రతి పంటను పంట నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి రాజు తెలిపారు. పంట నమోదు చేయడానికి వీలుగా రైతులు రైతు సేవా కేంద్రాల సిబ్బం దికి సహకరించాలన్నారు. పంట నమోదులో ఎటువంటి అవక తవకలు లేకుండా ఖచ్చితంగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. మండల, జిల్లా, డివిజన్ స్థాయి అధికా రులు తనిఖీలు నిర్వహిస్తారని వ్యత్యాసాలు కనిపిస్తే చర్యలు తీసుకుంటా రన్నారు. పంట నమోదు ఆదారంగానే పంట నష్ట పరిహారం, వడ్డీ లేని రుణాలు, పంట బీమా లాంటి పథకాలకు అర్హులవుతారన్నారు. అలాగే రైతులు వేసిన పంటకు క్రాప్ ఇన్సూరెన్స్ కట్టుకోవాలి ఈ నెల 31 గడువు పెంచారని కావున ప్రతి రైతు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందల ఆర్టీసీ డిపోలో శనివారం కార్గో మాసోత్సవాల పోస్టర్ ను డిపో మేనేజర్ ఏ .ప్రేమ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ కార్గో మాసోత్సవాలను ఈనెల 20 నుంచి జనవరి 19వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ మేరకు ప్రచార మాసోత్సవ కరపత్రాలను ప్రదర్శించారు. వినియోగదారుల సౌకర్యార్థం 2021 డిసెంబర్ 01 నుండి ప్రారంభమైన డోర్ డెలివరీ సేవలు నేటి వరకు విజయవంతంగా కొనసాగుతున్నాయాన్నారు. అందులో భాగంగా ఈనెల 20 నుంచి ప్రచార మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు 84 పట్టణాలకు పది కిలోమీటర్ పరిధిలో 50 కేజీల బరువు గల పార్శిలను కూడా తక్కువ ఖర్చుతో సురక్షితంగా డోర్ డెలివరీ కల్పిస్తామన్నారు. బుక్ చేసిన ప్రతి పార్శిల్లకు బీమా సౌకర్యం ఉందన్నారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

డాక్టర్ వైద్యనాథ్‌ను సన్మానించిన తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యునిగా పనిచేయుచున్న డాక్టర్ వేమవరం వైద్యనాథ్ ఇటీవల ప్రజా సంకల్ప వేదిక అవినీతి నిరోధక కమిటీ కడప జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించబడ్డాడు. ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న ,తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, సుబ్బారెడ్డి, ఐచర్ రమణ, చిన్నకోట్ల నాగరాజు ,వైద్యనాథను శాలువతో పూల మాలతో ఘనంగా సత్కరించారు.

ప్రతి ఒక్క విద్యార్థి నైపుణ్యాలపై అవగాహన కలిగి ఉండాలి

విద్యార్థులు ఆంగ్ల భాష పై పట్టు సాధించాలి

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర-చిత్తూరు: ప్రతి ఒక్క విద్యార్థి నైపుణ్యాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. శనివారం మహాత్మ జ్యోతిరావు పూలే భవనం నందు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలోకెరిర్ ఎక్స్పో ఎగ్జిబిషన్ ప్రారంభించారు. సుమారు 20 స్టాల్స్, క్యారియర్ మోడల్ కాంపిటీషన్ 107 టీములు, ఒకేషనల్ టీంలు 88, డ్రాయింగ్ పోటీలలో 96 టీములు పాల్గొన్నారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి కృషి చేయాలని పేర్కొన్నారు. గణితం ఇంగ్లీష్ వంటి వంటి సబ్జెక్టుల పైన మంచి పట్టు సాధించి ఉన్నత ఉద్యోగాలు ఏ విధంగా వస్తాయో తెలుసుకునేందుకు ఇది చక్కటి వేదిక అన్నారు. హైస్కూల్ విద్యార్థులు ప్రతి సబ్జెక్టు పైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఆసక్తి కలిగిన రంగంలో విద్యార్థులను తీర్చిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టుతున్నదని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థులుఆంగ్ల దినపత్రిక పై ప్రతిరోజు 20 నిమిషాలు చదవాలని తెలిపారు, యూట్యూబ్లో, విజ్ఞానానికి సంబంధించిన ఎన్నో విషయాలు ఉన్నాయని వాటిని తెలుసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్ ద్వారా అనేక పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాలలో, యూనివర్సిటీలలో పలు కోర్సులు ప్రవేశపెట్టి విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తున్నదని చెప్పారు. విద్యార్థులు పోటీపడే విధంగా ఉండాలని నెట్వర్క్ నైపుణ్యాలను అభ్యసించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేంద్రప్రసాద్, సర్వ శిక్ష అభియాన్ అధికారి వెంకటరమణ,సంబంధిత అధికారులతో పాల్గొన్నారు

తొండవాడ పాఠశాలలో శుభ్రత కార్యక్రమం

విశాలాంధ్ర-చంద్రగిరి: స్వచ్ఛభారత్ - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా చంద్రగిరి మండలం తొండవాడ పంచాయతీలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల, పాఠశాల చుట్టూ పరిసర ప్రాంతాలను శుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి (బుజ్జి రెడ్డి) జనసేన పార్టీ సీనియర్ నాయకులు తపసి మురళి రెడ్డి మాట్లాడుతూ, స్వచ్ఛత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి కర్తవ్యమని పేర్కొన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్య కరమైన సమాజాన్ని నిర్మించవచ్చని, స్వచ్ఛమైన వాతావరణమే ఉత్తమ జీవన ప్రమాణాలకు నాంది అని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని విద్యార్థులకు సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వచ్ఛభారత్ లక్ష్యాలను విజయవంతం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా ముందడుగు వేస్తోందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా పరిశుభ్రత కార్యక్రమాలు వేగంగా అమలవు తున్నాయని పేర్కొన్నారు. విద్యార్థుల చేత పరిశుభ్రత పాటించేలా ప్రతిజ్ఞ చేయించారు. ఈ శుభ్రత కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ అయ్యప్ప, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ప్రధానోపాధ్యాయుడు భాస్కర్, ఉమాపతి రెడ్డి కె. శంకర్ యాదవ్, వావులూరి రాఘవేంద్ర, పంచాయతీ కార్మికులు, స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి సంపూర్ణ సహకారం అందించిన పంచాయతీ కార్యదర్శికి, పారిశుధ్య సిబ్బందికి నిర్వాహకులు, మోహన్ రెడ్డి, మురళి రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి: గుర్తుతెలియని వాహనం ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. పూతలపట్టు నాయుడుపేట జాతీయ రహదారి అగరాల సమీపంలో గల నారాయణ కళాశాల సమీపంలో శుక్రవారం రాత్రి ఈ సంఘటన చోటుచేసుకుంది. మృతుడు సుమారు 40 సంవత్సరాల వయసు కలిగి తెల్లని బ్లూ లైన్లు గ్రిలు కలిగిన టీషర్టు, సిమెంట్ కలర్ ప్యాంటు ధరించి ఉన్నాడు. మృతుని వద్ద ఆధారాలు ఏవి దొరకలేదు. ఎస్సై ప్రవల్లిక స్థానిక వీఆర్వో విజయ్ ఆధ్వర్యంలో మృతదేహానికి పంచనామా నిర్వహించి శవ పరీక్ష నిమిత్తం తిరుపతి ఎస్వీ వైద్య కళాశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుని వివరాలు తెలిసినవారు సిఐ సురేష్ కుమార్ సెల్:94407 96760, ఎస్సై ప్రవల్లిక సెల్ 76718 45685నెంబర్ లకు ఫోన్ చేయవలసిందిగా పోలీసులు కోరారు.

ప్రభుత్వ పాఠశాలలు, వైద్య కళాశాలలను ప్రైవేటు భాగస్వామ్యం కిందకు తీసుకురావడం ప్రమాదకరం

విశాలాంధ్ర-వడమాల పేట: ప్రభుత్వ విద్య ప్రైవేట్ పబ్లిక్ పార్ట్నర్ షిప్ వైద్య రంగాల ప్రైవేటీకరణను తక్షణమే నిలిపివేయాలి. ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పబ్లిక్ పార్ట్నర్ షిప్ విధానంలో కొనసాగించడంలో తప్పులేదన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలను, అలాగే ప్రభుత్వ వైద్య విద్యను ప్రైవేటు చేతుల్లోకి నెట్టే విధంగా 10 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పబ్లిక్ పార్ట్నర్ షిప్ విధానంలో నడపాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఆల్ ఇండియా డెమోక్రటిక్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ తీవ్రంగా ఖండిస్తుంది.

శాస్త్రోక్తంగా శనీశ్వరస్వామికి తైలాభిషేకం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఉన్న శనీశ్వరస్వామికి శనివారం శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి నువ్వుల నూనె, మంచినూనె, పాలు, పెరుగు, చందనం, నారికేళం, కలశ జలాలతో అభిషేకం చేశారు. అనంతరం స్వామివారిని పలు పుష్పాల తో విశేషంగా అలంకరించారు. విశేష పూజలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు రామకృష్ణ శర్మ, గజానన శర్మ తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా జగన్ ముందస్తు జన్మదినం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముందస్తు జన్మదిన వేడుకలు శనివారం శ్రీకాళహస్తిలో జరిగాయి. మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని రామసేతు వంతెన నుంచి వైయస్సార్ విగ్రహం వరకు ఊరేగింపు చేశారు. వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కటింగ్ నిర్వహించి అన్నదానం చేశారు. ద్విచక్ర వాహనంలో వచ్చిన వారికి హెల్మెట్లను పంపిణీ చేశారు. ఐదు సంవత్సరాలలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిన జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ముందుగా నిర్వహించడం సంతోషంగా ఉందని మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అంజూరు శ్రీనివాసులు, కృష్ణారెడ్డి, రాజు, ఫరీద్, మునికృష్ణారెడ్డి కూడా పాల్గొన్నారు.

జగనన్న జన్మదినం ఘనంగా నిర్వహించాలి: నేదురుమల్లి

విశాలాంధ్ర-వెంకటగిరి: జనహృదయనేత, మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం వైఎస్ఆర్సిపి శ్రేణులు ఘనంగా నిర్వహించాలని వెంకటగిరి నియోజకవర్గ వైయస్సార్సీపీ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఏకైక నాయకుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి మాత్రమేనని అన్నారు. ఆయన నాయకత్వంలోనే రాష్ట్ర భవిష్యత్తు ఆధారపడి ఉందని స్పష్టం చేశారు. సంచలనాత్మక నిర్ణయాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత జగనన్నకే దక్కుతుందని పేర్కొన్నారు. పేదలు, మధ్యతరగతి సహా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా సేవా కార్యక్రమాలు కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. నేదురు మల్లి బంగ్లాలో రక్తదాన శిబిరం నేడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా నేదురుమల్లి నివాసంలో నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త శ్రీ నేదరుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్, రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు. వైఎస్ఆర్సిపి శ్రేణులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని నేదురుమల్లి కార్యాలయం వర్గాలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

గూడూరును జిల్లా చేయాలి

22న కోట సునీల్ కుమార్ ఆధ్వర్యంలో హెూమం

విశాలాంధ్ర-గూడూరు: గూడూరుని జిల్లాగా ప్రకటించాలని జరుపుతున్న మహెూత్కృష్ట ఉద్యమంలో ఈనెల 22 న సోమవారం ఉదయం 9.30 గంటల కు గూడూరులోని టవర్ క్లాక్ సెంటర్ సమీపము నందు గూడూరు జిల్లా సాధన కమిటీ వారి ఆధ్వర్యంలో శ్రీ విజయ దుర్గ అమ్మవారి ఉపపీఠం తరపున వేద పండితుల ఆధ్వర్యంలో శ్రీ విజయ దుర్గ అమ్మవారి సహిత, రుద్ర హెూమం, శ్రీ లక్ష్మీనరసింహస్వామి, దశమహా విద్యల హెూమం శ్రీ ఆంజనేయ స్వామి వారి మన్యుసూక్త హెూమం ఇతర దేవతల హెూమాలు నిర్వహించబడును అని శ్రీ విజయ దుర్గ అమ్మ వారి ఉప పీఠం నిర్వాహకులు కోట సునీల్ స్వామి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ప్రాంతం సస్యశ్యామలంగా అభివృద్ధి చెందాలని, జిల్లాగా ప్రకటించి మన ప్రాంతం ఆర్థికంగా మరింత ఉన్నత స్థాయిలో అభివృద్ధి జరగాలని భగవంతుని వేడుకుంటూ ఈ యాగం నిర్వహించబడుతుందన్నారు. గూడూరు ప్రాంతవాసుల సౌలభ్యం కోసం నిర్వహిస్తున్న ఈ యాగానికి మీరంతా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు.

గ్రామాల్లోని విద్యుత్ సమస్యలను పరిష్కరించాలి: ఎంపీపీ భాస్కర్ రెడ్డి

విశాలాంధ్ర-పుంగనూరు: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అప్పాజీ మండల సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో మండల ఎంపీపీ భాస్కర్ రెడ్డి అధ్యక్షత వహించారు మండల అభివృద్ధికి సంబంధించిన పలు బిల్లులకు సభ్యులు ఆమోదం తెలపడం జరిగింది ఈ సందర్భంగా ఎంపీటీసీలు సర్పంచులు తమ గ్రామాల్లో ఉన్న విద్యుత్ సమస్యలను సమావేశం దృష్టికి రావడం జరిగింది ఈ సమస్యలు పరిష్కరించాలని విద్యుత్ ఏఈ కి ఎంపీపీ భాస్కర్ రెడ్డి సూచనప్రాయంగా తెలియజేశారు సమస్యలన్నిటిని పరిష్కరిస్తామని విద్యుత్ అధికారులు తెలియజేశారు గ్రామాల్లో నీటి సమస్యలపై సర్పంచుల అధికారులు నిరుద్యోగం జరిగింది సంబంధాధికారి సమస్యల పరిష్కారం కోసం కొంత నిధులు కొరత ఉండటం వలన పనులు చేయలేకపోతున్నామని నిధులు సమకూర్చుకుని వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సమితి యాదవ్ సర్పంచులు ఎంపిటిసిలు పాల్గొన్నారు.

సిపిఐ శత వార్షికోత్సవాలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-వెంకటగిరి: లిజిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య సిపిఐ శతవాసికోత్సవాలను వెంకటగిరి నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటగిరి నియోజకవర్గ బాధ్యులు చిన్నం పెంచలయ్య పిలుపునిచ్చారు. శనివారం వెంకటగిరి గవర్నమెంట్ హాస్పిటల్ సర్కిల్లో సిపిఐ ముఖ్య సమావేశం ఎస్వి నరసింహులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బ్రిటిష్ సామ్రాజ్య వాదులకు ఎదురొడ్డి దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని నినదించిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని ఇలాంటి ఘన చరిత్ర కలిగిన పార్టీ శత వార్షికోత్సవాలు ప్రజలందరి భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సిపిఐ ఎర్ర జెండా ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొని అనేక పోరాటాలను నిర్వహించి విజయాలను సాధించిందని కొనియాడారు నైజాం నవాబులు కు వ్యతిరేకంగా తెలంగాణలో వేట్టి చాకిరి కి వ్యతిరేకంగా పోరాడిందన్నారు. భూమిలేని ప్రతి రైతుకు భూమి పంచాలని భూ పోరాటాల నడిపి వేలాది ఎకరాల భూమిని పంచిన చరిత్ర సిపిఐ దన్నారు. కార్మిక కర్షక విద్యార్థి యువజన మహిళ హక్కుల కోసం నిరంతరం ఉద్యమించి పార్లమెంటులో అనేక చట్టాల రూపకల్పనకు పూనుకున్న పార్టీ సీపీఐ. మతోన్మాద బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎర్రజెండా పార్టీల పైన బురదజల్లే కార్యక్రమాన్ని తీసుకొని మతతత్వాన్ని కులతత్వాన్ని ప్రజల్లో నింపి రెచ్చగొట్టాలని చూస్తున్నదని అన్నారు. మార్క్స్ రచించిన సిద్ధాంతాన్ని అంతం చేయడానికి మతోన్మాదుల శక్తి సరిపోదని కేవలం ఆపరేషన్ కగారు పేరుతో మనుషుల్ని చంపవచ్చు తప్ప సిద్ధాంతాన్ని చంపలేరని అన్నారు.

స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్రాతో పాఠశాలల అభివృద్ధి: ఎమ్మెల్యే కురుగొండ్ల

విశాలాంధ్ర-వెంకటగిరి: స్వచ్ఛత కేవలం ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా ప్రజా ఉద్యమంగా మారినప్పుడే రాష్ట్రం నిజమైన అభివృద్ధి బాటలో నడుస్తుందని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల వసతులను మెరుగుపరచి, విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆయన వెల్లడించారుశనివారం స్థానిక బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో ఎమ్మెల్యే స్వయంగా పాల్గొని పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి, పరిసరాలను శుభ్రం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీరు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాలు మెరుగుపడితేనే విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెరుగుతుందని పేర్కొన్నారుస్వచ్ఛత అనేది ఒకరోజు చేసే కార్యక్రమం కాదని, నిరంతర బాధ్యతగా మారాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. పాఠశాలల పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే విద్యార్థులు ఆరోగ్యంగా ఎదిగి సమాజానికి ఉపయోగపడే పౌరులుగా మారతారని ఆయన అభిప్రాయపడ్డారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ద్వారా గ్రామాలు, పట్టణాలు మాత్రమే కాకుండా విద్యా సంస్థల్లోనూ సానుకూల మార్పు తీసుకురావాలన్నదే ప్రభుత్వ సంకల్పమని తెలిపారుఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, వివిధ శాఖల అధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొని స్వచ్ఛతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు.

టికే పురం ఎస్టీ కాలనీలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-పిచ్చాటూరు: పిచ్చాటూరు మండలం టీకే పురం పంచాయతీ పరిధిలోని ఎస్టీ కాలనీలో శనివారం ముందస్తు క్రిస్మస్ వేడుకలను సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. స్మైల్ చిల్డ్రన్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ట్రస్ట్ చారిటబుల్ ఫౌండర్, డైరెక్టర్, హెచ్ఎంటీ ఫౌండర్ సెల్వరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.క్రిస్మస్ పండుగను కేవలం ఆనందోత్సవంగా కాకుండా సేవా భావనతో మేళవించి నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గుడ్ షెపర్డ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో పేద ప్రజలకు దుప్పట్లు, చిరు పంపిణీ చేశారు. పిచ్చాటూరు, కెవిబి పురం మండలాల్లోని 20 గ్రామాల పరిధిలో పేద కుటుంబాలకు సహాయం అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. అలాగే ఏయిడ్స్ బాధితులకు, అవసరంలో ఉన్న వర్గాలకు సామాజిక సేవల ద్వారా అండగా నిలుస్తున్నామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సెల్వరాజ్ మాట్లాడుతూ, పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించాలనే లక్ష్యంతో జాయ్ ట్యూషన్ సెంటర్ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. విద్యా సేవలో భాగంగా పనిచేస్తున్న వాలంటీర్లకు వేతనాలు కూడా అందజేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న పాస్టర్ అన్బురాజ్, పాస్టర్ పాల్గుణ క్రిస్మస్ సందేశాన్ని అందిస్తూ, ప్రేమ, కరుణ, సేవా భావనలతో సమాజంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.సేవా కార్యక్రమాలతో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలు ఆదర్శప్రాయమని స్థానికులు ప్రశంసించారు.

రోడ్డుపై వరి నాట్లు.. కాంగ్రెస్ వినూత్న నిరసన

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: వర్షం నీటితో నిండిన రోడ్డును బాగు చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం శ్రీకాళహస్తి మండలం వేడం రోడ్డుపై నిరసన కార్యక్రమం జరిగింది. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బాల గురవం ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు రోడ్డుపై వరి నాట్లు వేసి నిరసన తెలిపారు. రెండు వారాల క్రితం కురిసిన వర్షాలకు రోడ్డుపై ఇప్పటికీ నీళ్లు నిలిచాయని, ప్రజలు, వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉందని తెలిపారు. ప్రజలు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం, అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆయన ఆరోపించారు. అత్యవసర సమయంలో శ్రీకాళహస్తి పట్టణానికి వెళ్లడానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు వెంటనే చర్యలు తీసుకొని రోడ్డును మరమ్మతు చేయాలని, వర్షం నీళ్లు రోడ్లపైకి రాకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా వరినాట్లు వేస్తున్నామని, ప్రజలు సమస్యలపై పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం పార్టీ సమన్వయకర్త దామోదర్ రెడ్డి, పార్టీ నాయకులు సురేందర్ రెడ్డి, రాహుల్, నవీన్, ఆసిఫ్, కళ్యాణ్ తదితరులు కూడా పాల్గొన్నారు.

వేణుగోపాల స్వామి ఆలయంలో పరకామణి లెక్కింపు

విశాలాంధ్ర-కార్వేటినగరం: శ్రీ కార్వేటి నగరం లోని రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో శనివారం పరకామణి లెక్కింపుగా ఒక లక్ష 32 వేల 386 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారి సురేష్ కుమార్ తెలిపారు. ఈ ఆదాయాన్ని టిటిడిఓ కి జమ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. భక్తులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పరకామణి లెక్కింపులో టీటీడీ సిబ్బంది పాల్గొన్నారు.

బినామీ పట్టాలను రద్దు చేయాలి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం ఇనగలూరు రెవెన్యూ పరిధిలోని బినామీ పట్టాలను రెవెన్యూ అధికారులు వెంటనే రద్దు చేయాలని సీపీఐ ఏరియా కార్యదర్శి గురవయ్య డిమాండ్ చేశారు. శనివారం ఆయన ఆక్రమణకు గురైన భూములను పరిశీలించారు. స్థానికంగా ఉన్న వారి భూములను ఇతరులు ఆక్రమిస్తున్నారని వారి పేరుతో పట్టాలను మార్చుకుంటున్నారని ఆరోపించారు. స్థానికేతరులు, ఆర్మీలో పని చేసినట్లు రికార్డులు సృష్టించి భూములను తీసుకుంటున్నారని, అదేవిధంగా వివిధ రకాల పరిశ్రమలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆక్రమిస్తున్నారని ఆరోపించారు. అధికార పార్టీ నాయకులు పట్టాలను సృష్టించుకుంటున్నారని కలెక్టరు జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించాలని కోరారు.

విశ్వభారతిలో గ్రీన్ డే వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణం గోపాల వనంలో గల విశ్వభారతి ఇంగ్లీషు మీడియం పాఠశాలలో శనివారం గ్రీన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పిల్లలు అందరూ గ్రీన్ డ్రెస్ లో వచ్చారు. పచ్చని మొక్కలు, పచ్చని కూరగాయలు తెచ్చారు. అలాగే మొక్కలు నాటారు. పాఠశాల మొత్తాన్ని గ్రీన్ కలర్ తో అలంకరణ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్ మాస్టర్ శ్రీధర్, కరెస్పాండెంట్ శోభా గ్రీన్ డే ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమములో ఉపాధ్యాయులు వి.విజయ్, అఫ్రోజ్ బాబు, గురవయ్య, హసీనా పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు పరిశీలన

విశాలాంధ్ర-పెద్దపంజాణి: మండలంలోని కోగిలేరు గ్రామపంచాయతీ పరిధిలోని బసవరాజు కండ్రిగ సమీపంలో జరుగుతున్న జాతీయ మహాత్మ గాంధీ ఉపాధి హామీ పనులను సర్పంచ్ రమేష్ బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా సప్లై చానల్ పనులను పరిశీలించి, ఉపాధి హామీ వేతనదారులకు చేసిన పనులకు సంబంధించి బిల్లులు సకాలంలో వారి ఖాతాల్లో పడేలా చొరవ చూపాలని ఫీల్డ్ అసిస్టెంట్ భార్గవికి సూచించారు. అలాగే పనులు కావాలనే వారికి మరిన్ని పనులు కల్పించేలా మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి చర్యలు తీసుకోవాలన్నారు. చేపడుతున్న పనులలో ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకు వస్తే సంబంధిత అధికారులకు తెలిపి పరిష్కారానికి కృషి చేస్తానని ఉపాధి హామీ వేతనదారులకు చెప్పారు.

జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు ఘనంగా జరుపుకోవాలి

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలంలో మాజీ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు ఘనంగా జరుపుకుంటున్నట్లు బైరెడ్డిపల్లి మండల నాయకులు రాష్ట్ర వైసీపీ కార్యదర్శి మొగశాల కృష్ణమూర్తి నాయకులు, కార్యకర్తలకు తెలియజేశారు.ప్రతి పంచాయతీ కేంద్రంలోనూ పుట్టినరోజును పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమాలలో ప్రతి ఒక్క వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని, ఆయన పిలుపునిచ్చారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 21న జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సెలబ్రేషన్స్ మండలంలో ఘనంగా జరుపుకుంటున్నామని అదేవిధంగా ఈ సంవత్సరం కూడా ఆయన పుట్టినరోజుకు సన్నాహాలు చేస్తున్నామని కృష్ణమూర్తి ఈ సందర్భంగా మీడియాకు తెలియజేశారు.

సైన్స్ ఫెయిర్ లో రాష్ట్రస్థాయికి ఎంపికైన పిచ్చాటూరు విద్యార్థులు

విశాలాంధ్ర-పిచ్చాటూరు: పిచ్చాటూరు జిల్లా ఉన్నత పాఠశాల లో ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థులు స్వాతి మరియు మాన్విత సైన్స్ ఫెయిర్ ప్రాజెక్టు ప్రదర్శనలో రాష్ట్రస్థాయిలో ఎంపికయ్యారని జిల్లా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరి ప్రకాష్ తెలిపారు. ఈ ప్రదర్శనలో విద్యార్థుల ఆలోచన మేరకు గైడ్ టీచర్ భారతిని అభినందించారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులకు పిచ్చాటూరు మండల విద్యాశాఖ అధికారిని డాక్టర్ హేమమాలిని విద్యార్థులకు ధ్రువీకరణ పత్రం అందించి అభినందించారు.